మార్నింగ్ కాఫీ విత్ హాట్ న్యూస్‌తో...! మీ

# డ్రీమ్ టైమ్స్

తెలుగు దిన పత్రిక

ఆదివారం 08-02-2026
పేజీలు: 8 వెల: రూ.2/-

సంపుటి:5 సంచిక 109

Published from Kurnool circulated all over Andhra Pradesh and Telangana All District



## విలేకరులు కావలెను




తెలంగాణ ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా డ్రీమ్ టైమ్స్ దినపత్రికలో బ్యూరో, మండలాల రిపోర్టర్ గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయిలో ఉత్సాహవంతులైన యువతి ,యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును

8500066609




# క్వాంటమ్ గేమ్ చేంజర్

## తొలి కంప్యూటింగ్ వ్యవస్థ అమరావతిలో

- డిసెంబరు నాటికి తొలి 'కంప్యూటర్' చేతికి
- దీంతో 35-40 ఏళ్లపాటు యువత భవిత బంగారమే
- కేవలం క్వాంటమ్‌కు మాత్రమే కాదు, లక్షల్లో నిపుణుల తయారీకీ నాంది పలుకుతున్నా
- క్వాంటమ్‌లో నోబెల్ తెస్తే 100 కోట్ల నజరానా: సీఎం
- అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ భవనాలకు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్‌తో కలిసి శంకుస్థాపన
- 15 ప్రముఖ సంస్థలతో ఎంవోయూలు
- త్వరలోనే క్వాంటమ్‌లో ఎంటెక్ కోర్సులు
- రూ.6వేల కోట్లతో నేషనల్ క్వాంటమ్ మిషన్: జితేంద్ర సింగ్

**అమరావతి, గుంటూరు, ఫిబ్రవరి 07 (డ్రీమ్ టైమ్స్)**

మరో 35, 40 ఏళ్ల పాటు యువత భవితను తీర్చిదిద్దేలా సాంకేతిక రంగం వైపు అడుగులు వేస్తున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. చరిత్రను సృష్టించాలన్నా, తిరగ రాయాలన్నా అది విద్యార్థులకే సాధ్యమని వ్యాఖ్యానించారు. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ భవనాలకు కేంద్ర మంత్రి జితేంద్రసింగ్ తో కలిసి శనివారం చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్వాంటమ్ కంప్యూటింగ్ మొత్తం దేశానికే గేమ్ చేంజర్ కానుందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్క ఇంజనీరింగ్, మెడిసిన్ విద్యార్థి కృత్రిమ మేధ (ఏఐ) , క్వాంటమ్ కంప్యూటింగ్‌లో నైపుణ్యం సాధించాలని పిలుపునిచ్చారు. ఈ నెల 16వ తేదీన బిల్ గేట్స్ ఏపీకి వస్తున్నారని తెలిపారు. 'ఇక్కడ ఈరోజు 'క్వాంటమ్ వ్యాలీ భవనాలకు మాత్రమే నేను పునాది వేయడం లేదు. గ్లోబల్ క్వాంటమ్ కంప్యూటింగ్ విప్లవంలో భాగస్వామ్యమయ్యే నిపుణుల తయారీకి కూడా నాంది పలుకుతున్నాను.

-మిగతా 3 లో






# పంచాయతీ పోరుకు సర్కారు సన్నద్ధం

- పంచాయతీ ఎన్నికల తొలి ప్రక్రియ ప్రారంభం
- వచ్చే నెల 9 నాటికి వార్డుల వారీ ఓటర్ల జాబితా సిద్ధం చేయాలంటూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు

**అమరావతి, ఫిబ్రవరి 07 (డ్రీమ్ టైమ్స్)**

మార్చి నెలాఖరు నాటికి గ్రామ పంచాయతీల పాలకవర్గాల పదవీకాలం ముగియనుంది. దీంతో అప్రమత్తమైన రాష్ట్ర ఎన్నికల కమిషన్ చట్ట ప్రకారం తీసుకోవాల్సిన చర్యలపై ఆదేశాలు జారీ చేసింది. మార్చి 9 నాటికి గ్రామ పంచాయతీల్లో వార్డుల వారీగా ఓటర్ల జాబితా సిద్ధం చేసుకోవాలని అన్ని జిల్లాల పంచాయతీ అధికారులకు కమిషన్ సూచించింది. ఈ ఏడాది జనవరి 1 నాటికి సిద్ధమైన అసెంబ్లీ ఓటర్ల జాబితా తీసుకుని, వార్డుల వారీగా ఫొటో ఓటర్ల జాబితా సిద్ధం చేసుకోవాలని పేర్కొంది. అయితే గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలంటే ముందుగా బీసీ రిజర్వేషన్లను ఖరారు చేయాలి.

-మిగతా 3 లో


# తిరుపతి పోలీస్ బాస్.. సుడిగాలి పర్యటన

- కోడూరు నియోజకవర్గంలోని పోలీస్ స్టేషన్లో తనిఖీ
- స్థానిక అధికారులతో మమేకమై
- హెల్మెట్ల పంపిణీతో పరిచయం చేసుకుంటూ..

**తిరుపతి బ్యూరో (డ్రీమ్ టైమ్స్)**

తిరుపతి జిల్లాలో కొత్తగా చేరిన రైల్వేకోడూరు నియోజకవర్గంలో శనివారం జిల్లా పోలీస్ బాస్ ఎస్పి సుబ్బరాయుడు సుడిగాలి పర్యటన చేశారు. కొత్త జిల్లాలో చేరిన నియోజకవర్గానికి తొట్ట తొలిగా వచ్చిన ఎస్పీ సుబ్బరాయుడుకు స్థానిక పోలీసు అధికారులు ఘన స్వాగతం పలికారు. ఎస్పీ ఏర్పాట్లను ఘనంగా చేశారు. ముందుగా రైల్వేకోడూరు కు హాజరైన ఆయన స్థానిక ప్రజలకు హెల్మెట్లను పంపిణీ చేశారు. శాంతి భద్రతలపై జాగ్రత్తలు సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్ ఎంత ముఖ్యమో ఎస్పీ వివరించారు. ఎస్పి సుబ్బరాయుడు వెంట రేణిగుంట డి.ఎస్.పి శ్రీనివాసరావు కూడా వచ్చారు. ఈ సందర్భంగా కోడూరు పోలీస్ స్టేషన్ లోని సిఐలు చంద్రశేఖర్, శ్రీనివాసులు ఆధ్వర్యంలోని పోలీసు సిబ్బందిని పలకరించారు. అక్కడ నుంచి ఆయన ఓబులవారిపల్లి పోలీస్ స్టేషన్ను సందర్శించారు.

-మిగతా 3 లో




# ముంబై మేయర్ పదవి బిజెపికే

- బిజెపి మేయర్ అభ్యర్థిగా రితూ తావ్డే
- డిప్యూటి మేయర్‌గా శివసేన కార్పొరేటర్ సంజయ్ శంకర్ ఘాడి
- నామినేషన్లు దాఖలు..11న ఎన్నిక

**ముంబై,-**

ముంబయి మేయర్ పదవిని బిజెపి దక్కించుకోవడం ఖాయమైంది. ఈ క్రమంలో అధికార మహాయుతి కూటమి అభ్యర్థిని ఖరారు చేసింది. భాజపా కార్పొరేటర్ రితూ తావ్డే ఈ బరిలోకి దిగనున్నట్లు ఆ పార్టీ నేత అమిత్ సతమ్ ప్రకటించారు. పార్టీ అగ్ర నాయకత్వంతో సంప్రదింపులు జరిపిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. స్థానికంగా భాజపా సీనియర్ నేత అయిన రితూ మూడుసార్లు కార్పొరేటర్‌గా ఎన్నికయ్యారు. ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ విద్యా కమిటీ అధ్యక్షురాలిగా పనిచేసిన అనుభవం కూడా ఆమెకు ఉంది. ఇక, డిప్యూటీ మేయర్ పదవికి కూటమి అభ్యర్థిగా శివసేన కార్పొరేటర్ సంజయ్ శంకర్ ఘాడిని ఎంపిక చేసినట్లు సతమ్ వెల్లడించారు. రితూ, సంజయ్‌లు శనివారం నామినేషన్లు దాఖలు చేశారు. ఫిబ్రవరి 11న మధ్యాహ్నం ఈ మేయర్ ఎన్నిక జరగనుంది. కాగా.. బృహన్ ముంబయి కార్పొరేషన్ బీఎంసీలో 227 స్థానాలకు జరిగిన ఎన్నికల్లో అధికార మహాయుతి కూటమి ఘన విజయం సాధించింది. 118 చోట్ల (భాజపా 89, శివసేన 29) గెలుపును కైవసం చేసుకుంది. ఇక, శివసేన (యూబీటీ) 65, దాని మిత్రపక్షాలైన మహారాష్ట్ర నవనిర్మాణ సేన 6, నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ(శరద్‌పవార్) 1, కాంగ్రెస్ 24, ఏఐఎంఐఎం 8, ఎన్సీపీ (అజిత్ పవార్) 3, సమాజ్ వాద్ పార్టీ 2 స్థానాలను దక్కించుకున్నాయి. అయితే బిజెపి పైచేయి సాధించడంతో ఇప్పుడు మేయర్ కోసం పట్టుపట్టింది.

# టర్కీ పై ఇండియన్స్ రివేంజ్..




- జమ్మూ-కాశ్మీర్ అంశంలో పాకిస్తాన్‌కు టర్కీ మద్దతు
- టర్కీ వెళ్లే భారతీయుల సంఖ్య క్రమంగా తగ్గుదల ఒక్క ఏడాదిలోనే దాదాపు 25 శాతం తగ్గుదల
- 2024లో 330,985 మంది భారతీయులు టర్కీ వెళ్లగా.. 2025లో 250,762 మంది మాత్రమే టర్కీ వెళ్లారు.
- టర్కీ పర్యాటక విభాగం తాజాగా విడుదల చేసిన గణాంకాల ద్వారా ఈ విషయం వెల్లడి

**న్యూఢిల్లీ**

టర్కీ కొన్నేళ్లుగా ఇండియాకు వ్యతిరేకంగా వ్యవహరిస్తోంది. టర్కీలాగే పాకిస్తాన్ కూడా ఇస్లాం దేశం కావడం వల్ల ఇండియా-పాక్ అంశంలో పాకిస్తాన్‌కు మద్దతు ఇస్తూ వస్తోంది. అయితే, ఇప్పుడు టర్కీ వైఖరి ఆ దేశంపై ప్రభావం చూపుతోంది. ఇండియా నుంచి టర్కీ వెళ్లే భారతీయ సందర్శకుల సంఖ్య భారీగా తగ్గిపోయింది. ఒక్క ఏడాదిలోనే దాదాపు 25 శాతం తగ్గుదల కనిపించింది. టర్కీ పర్యాటక విభాగం తాజాగా విడుదల చేసిన గణాంకాల ద్వారా ఈ విషయం వెల్లడైంది. టర్కీ వెళ్లే భారతీయుల సంఖ్య క్రమంగా తగ్గుతోంది.టర్కీకి, ఇండియాకు మధ్య కొన్నేళ్లుగా విబేధాలున్నాయి. టర్కీ అనుసరిస్తున్న తప్పుడు వైఖరే దీనికి కారణం.

-మిగతా 3 లో



# మరో ట్రావెల్స్ బస్సు 'టెర్రర్'!

- హైదరాబాద్ నుంచి వస్తున్న ఏసీ స్లీపర్ బస్సు ఇంజిన్‌లో పొగలు, మంటలు
- సైడ్ మిర్రర్ నుంచి గమనించిన డ్రైవర్, క్లీనర్
- పయాణికులను అప్రమత్తం చేసి దించేసిన సిబ్బంది
- ఆ వెంటనే మంటల్లో దగ్ధమైన బస్సు
- 39 మంది ప్రయాణికులు సురక్షితం
- ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల వద్ద ఘటన

**కంచికచర్ల, ఫిబ్రవరి 07 (డ్రీమ్ టైమ్స్)**

ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల వద్ద శనివారం ఉదయం ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు అగ్నిప్రమాదానికి గురైంది. డ్రైవర్ అప్రమత్తతతో 39 మంది ప్రయాణికులు సురక్షితంగా ప్రాణాలతో బయటపడ్డారు. వివరాల ప్రకారం.. వరుణ్ ట్రావెల్స్‌కు చెందిన ఇంటర్ సీటీ ఏసీ స్లీపర్ బస్సు హైదరాబాద్ నుంచి 39 మంది ప్రయాణికులతో గుంటూరు బయలుదేరింది. బస్సులో ఒక డ్రైవర్, ఒక క్లీనర్ ఉన్నారు. శనివారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో బస్సు నందిగామ దాటి కీసర టోల్‌గేట్ వద్దకు వచ్చింది. అక్కడినుంచి బయలుదేరిన తర్వాత 5.30 గంటల సమయంలో ఇన్వెంటా కెమికల్స్ సమీపానికి రాగానే బస్సు వెనుక భాగం

-మిగతా 3 లో



# అమెరికాతో ఒప్పందం మనకే నష్టం

- మన రైతులకు తీరని అన్యాయంజరగనుంది
- ఎక్స్ వేదికగా కాంగ్రెస్ జైరామ్ రమేశ్ విమర్శలు

3 లో



# మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

- బస్తర్ జిల్లాలో లొంగిపోయిన 51మంది మావోలు
- వీరిపై రూ.1.61 కోట్ల రివార్డు

3 లో

# విద్యతో పాటు సంస్కారం కూడా నేర్పండి

- పిల్లలను తీర్చిదిద్దే బాధ్యత విద్యాలయాలదే
- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

3 లో



# ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో అనిల్ అంబానీ

### సంభాషణల్లో స్వీడిష్ మహిళ ప్రస్తావన



**న్యూఢిల్లీ: -ఫిబ్రవరి 07 (డ్రీమ్ టైమ్స్)**
లైంగిక నేరస్తుడు జెఫ్రీ ఎప్‌స్టీన్‌కు సంబంధించి అమెరికా న్యాయ శాఖ విడుదల చేసిన పత్రాల్లో భారత పారిశ్రామికవేత్త అనిల్ అంబానీకి సంబంధించిన కొత్త విషయాలు బయటపడ్డాయి. ఈ పత్రాలు 2017-2019 మధ్య ఎప్‌స్టీన్, అనిల్ అంబానీ మధ్య జరిగిన సంభాషణలకు సంబంధించినవి. బ్లూమ్‌బర్గ్ కథనం ప్రకారం ఈ చర్చలు వ్యాపారం, ప్రపంచ వ్యవహారాలతోపాటు మహిళలను ప్రస్తావించాయి. 2017 మార్చి 9న జరిగిన ఈ-మెయిల్ సంభాషణలో ఎప్‌స్టీన్‌ని అనిల్ మీ సూచన ఏమిటని అడిగారు. దీనికి ఎప్‌స్టీన్ మీటింగ్ సరదాగా సాగేందుకు ఒక పొడవైన స్వీడిష్ అందగత్తె ఉంటే మంచిది అన్నారు. దీనికి అనిల్ అంబానీ ఏర్పాటు చేయండి అని బదులిచ్చారు. అంతర్జాతీయ ప్రయాణాలు, వ్యాపారం, సమావేశాలు, ప్రపంచ వేదికలపై వేడులకు సంబంధించి అనిల్ అంబానీ, ఎప్‌స్టీన్ మధ్య చర్చలు జరిగినట్లు ఇతర ఈ-మెయిల్స్ వెల్లడించాయి.

# అది రాజకీయ దురుద్దేశ ఆరోపణ

### 1980 నాటి ఓటర్ల జాబితాలో నా పేరు చేర్చలేదు
### ఢిల్లీ సెషన్స్ కోర్టులో సోనియా గాంధీ వాదనలు



**న్యూఢిల్లీ: ఫిబ్రవరి 07 (డ్రీమ్ టైమ్స్)**
భారత పౌరసత్వం పొందడానికి మూడేళ్ల ముందుగానే 1980 నాటి ఓటర్ల జాబితాలో తన పేరు చేర్పించినట్లు వచ్చిన ఆరోపణ పూర్తిగా రాజకీయ దురుద్దేశంతో చేసినది అని కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ అన్నారు. 1980లోనే ఓటరు జాబితాలోకి తన పేరు చేరలేదని ఆమె స్పష్టం చేశారు. సోనియా గాంధీపై ఈ ఆరోపణలను ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు న్యాయవాది, సెంట్రల్ ఢిల్లీ కోర్టు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వికాస్ త్రిపాఠి చేశారు. 2025 సెప్టెంబరు 11న ఇవే ఆరోపణలతో ఆయన ఢిల్లీలోని మెజిస్ట్రీరియల్ కోర్టులో క్రిమినల్ పిటిషన్ కూడా దాఖలు చేశారు. అయితే ఆ కోర్టు ఆ పిటిషన్‌ను కొట్టివేసింది. దీంతో ఆయన ఇదే అంశంపై ఢిల్లీలోని సెషన్స్ కోర్టులో రివిజన్ పిటిషను దాఖలు చేశారు. దీనిపై ఢిల్లీ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి జస్టిస్ విశాల్ గోగే విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా సోనియా గాంధీ న్యాయవాదులు తరణ్నుమ్ చీమా, కన్నికా సింగ్, ఆకాశ్ సింగ్ ఆమె తరపున వాదనలు వినిపించారు. సోనియా గాంధీపై వికాస్ త్రిపాఠి చేసిన ఆరోపణ పూర్తిగా రాజకీయ దురుద్దేశంతో కూడుకున్నదని కోర్టుకు విన్నవిస్తూ అఫిడవిట్‌ను సమర్పించారు. అదొక నిరాధారమైన, పనికిమాలిన, చట్టాన్ని దుర్వినియోగం చేసే అభియోగమని తెలిపారు. వికాస్ త్రిపాఠి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేయాలని కోరారు. దీనిపై తదుపరి విచారణను ఫిబ్రవరి 21వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. 1968లో రాజీవ్ గాంధీతో సోనియాగాంధీకి వివాహమైంది. 1983 ఏప్రిల్ 30న ఆమెకు భారత పౌరసత్వం లభించింది.

# లంచం తీసుకున్న రక్షణ శాఖ అధికారులు..

### రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న సీబీఐ



**ముంబై ,ఫిబ్రవరి 07 (డ్రీమ్ టైమ్స్)**
రక్షణ శాఖకు చెందిన ఇద్దరు అధికారులు రూ.2 లక్షలు లంచం తీసుకున్నారు. ట్రాప్ చేసిన సీబీఐ రెడ్ హ్యాండెడ్‌గా వారిని పట్టుకున్నది. డిఫెన్స్ ఆఫీసర్స్ ఇళ్లల్లో సోదాలు చేసింది. ఈ వ్యహారంలో ఇతర అధికారుల పాత్రపై దర్యాప్తు చేస్తున్నది. మహారాష్ట్రలోని పూణేలో ఈ సంఘటన జరిగింది. ఖడ్కిలోని మిలిటరీ ఇంజనీరింగ్ సర్వీసెస్ (ఎంఈఎస్)కు సంబంధించిన కాంట్రాక్ట్ పనులను ఒక ప్రైవేట్ కంపెనీ కాంట్రాక్టర్ పూర్తి చేశాడు.కాగా, ఎంఈఎస్‌కు చెందిన రక్షణ శాఖ అధికారులైన అసిస్టెంట్ గ్యారిసన్ ఇంజినీర్ సునీల్ నికం, జూనియర్ ఇంజినీర్ సురేష్ మష్కే బిల్లుల చెల్లింపు నిలిపివేసినట్లు ఆ కాంట్రాక్టర్ ఆరోపించాడు. డిఫెన్స్ అధికారులు రూ.6 లక్షలు లంచం డిమాండ్ చేసినట్లు సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ)కు ఫిర్యాదు చేశాడు. మరోవైపు ఫిబ్రవరి 3న సీబీఐ కేసు నమోదు చేసింది. ఫిబ్రవరి 5న సీబీఐ అధికారులు ట్రాప్ వేశారు. జూనియర్ ఇంజినీర్ సురేష్ తన కార్యాలయంలో కాంట్రాక్టర్ నుంచి తొలి విడతగా రూ.2 లక్షలు లంచం తీసుకోగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఆ అధికారితో పాటు అసిస్టెంట్ గ్యారిసన్ ఇంజినీర్ సునీల్ నికంను కూడా సీబీఐ అధికారులు అరెస్ట్ చేశారు. వారి నివాసాలు, కార్యాలయాల్లో సోదాలు చేశారు. కొన్ని పత్రాలతో పాటు రూ.1,88,500 నగదు స్వాధీనం చేసుకున్నారు. కాంట్రాక్ట్ పనుల బిల్లుల చెల్లింపు కోసం లంచం డిమాండ్ వ్యవహారంలో ఇతర అధికారుల ప్రమేయంపైనా సీబీఐ దర్యాప్తు చేస్తున్నది.

# రష్యాతో ఆయిల్ కొనుగోళ్లు తగ్గించిన ఇండియా

### టారిఫ్‌లు తగ్గించిన ట్రంప్



**న్యూఢిల్లీ: -ఫిబ్రవరి 07 (డ్రీమ్ టైమ్స్)**
భారత్‌పై విధించిన సుంకాలను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తగ్గించారు. ఈ మేరకు టారిఫ్‌లు తగ్గిస్తూ ట్రంప్ ఆదేశాలు జారీ చేశారు. ఈ నిర్ణయం శుక్రవారం అర్ధరాత్రి నుంచి అమలులోకి వచ్చింది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేయబోమని ఇండియా హామీ ఇచ్చిన నేపథ్యంలో టారిఫ్‌ల తగ్గింపు నిర్ణయాన్ని అమెరికా అమలు చేస్తోంది. రష్యా నుంచి నేరుగా కానీ, లేదా పరోక్షంగా కానీ చమురు కొనబోమని ఇండియా హామీ ఇచ్చిందని ట్రంప్ ప్రకటించాడు.ఇటీవలి కాలంలో ఇండియా.. రష్యా నుంచి చమురు కొనుగోలు తగ్గించినట్లు ప్రచారం జరుగుతోంది. మరోవైపు అమెరికా నుంచి చమురు సహా ఎనర్జీ సంబంధిత ఉత్పత్తులు కొనుగోలు చేస్తామని కూడా ఇండియా హామీ ఇచ్చింది. కొత్త టారిఫ్‌లు అమలులోకి రావడంతో ఇకపై ఇరు దేశాల మధ్య ఉత్పత్తులపై 18 శాతం మత్రమే పన్నులు ఉంటాయి. ఇది దేశీయ ఎగుమతి దారులకు, తయారీదారులకు మేలు చేస్తుందని భారత్ భావిస్తోంది. అమెరికా నుంచి ఇండియా 500 బిలియన్ డాలర్ల ఉత్పత్తుల్ని దిగుమతి చేసుకోనుంది. అలాగే భారత ఎగుమతిదారులకు 30 ట్రిలియన్ డాలర్ల మార్కెట్ అందుబాటులోకి వస్తుంది. ఇది చరిత్రాత్మక విజయం అని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. మరోవైపు తాజాగా ఇరు దేశాల మధ్య జరిగిన ఒప్పందం అమలులోకి రావడంపై ప్రధాని మోదీ స్పందించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు కృతజ్ఞతలు తెలిపారు. ఇది ఇరు దేశాలకు మంచి శుభవార్త అని, రెండు దేశాల మధ్య బలమైన సంబంధాల కోసం వ్యక్తిగత నిబద్ధతతో కృషి చేసిన ట్రంప్‌నకు థాంక్స్ అని మోదీ ఎక్స్‌లో పేర్కొన్నారు. ఈ డీల్ ఇండియాలోని రైతులు, ఎంఎస్ఎంఈలు, స్టార్టప్‌లు, మత్స్యకారులకు కొత్త అవకాశాల్ని సృష్టిస్తుందని అభిప్రాయపడ్డారు. మేకిన్ ఇండియా లక్ష్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని, మహిళలు, యువతకు భారీ ఉపాధి అవకాశాలు పెరుగుతాయని మోదీ అభివర్ణించారు.

# రెండు రోజుల పర్యటన కోసం మలేసియా చేరుకున్న మోదీ..

### స్వాగతం పలికిన మలేసియా ప్రధాని



**న్యూఢిల్లీ: ఫిబ్రవరి 07 (డ్రీమ్ టైమ్స్)**
: ప్రధాని నరేంద్ర మోదీ మలేసియాలో పర్యటిస్తున్నారు. రెండు రోజులపాటు ఆయన మలేసియాలో ఉంటారు. ఈ మేరకు ప్రత్యేక విమానంలో శనివారం సాయంత్రం మోదీ మలేసియా చేరుకున్నారు. ఆయనకు ఆ దేశ ప్రధాని అన్వర్ ఇబ్రహీం ఘన స్వాగతం పలికారు. రాజధాని కౌలాలంపూర్‌లో చిన్నారులు రెండు దేశాల జాతీయ పతాకాలు చేతపట్టుకోగా.. మలేసియా ప్రధానితోపాటు ఇరు దేశాల ఉన్నతాధికారులు స్వాగతం పలికారు.అనంతరం ఒకే కారులో మోదీ, అన్వర్ హోటల్‌కు చేరుకున్నారు. ప్రధాని హోదాలో మోదీ అక్కడ పర్యటించడం ఇది మూడోసారి. ఈ పర్యటన ద్వారా రెండు దేశాల మధ్య వ్యాపార, వాణిజ్య సంబంధాలు బలోపేతం కావడంతోపాటు, కీలక అంశాల్లో సహకారం దిశగా ఒప్పందాలు జరగనున్నాయి. రక్షణ, భద్రత, ఆర్థిక పరమైన అంశాలపై మోదీ, అన్వర్ చర్చిస్తారు. మలేసియా ప్రధాని ఆహ్వానం మేరకు ఈ పర్యటన చేపడుతున్నట్లు మోదీ ప్రకటించారు. ఇరు దేశాల మధ్య సంబంధాలు వేగంగా బలోపేతం అవుతున్నాయని, ఈ పర్యటన వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత వృద్ధి చేస్తుందని భావిస్తున్నట్లు మోదీ పేర్కొన్నారు. అలాగే మోదీ.. మలేసియాలోని భారతీయులతో ప్రత్యేకంగా సమావేశమవుతారు. అక్కడ దాదాపు మూడు మిలియన్లకుపైగా భారత జాతీయులు నివసిస్తున్నారు.అక్కడ ఉంటున్న భారతీయులు రెండు దేశాల మధ్య స్నేహానికి, చారిత్రక నేపథ్యానికి వారధిగా మారారని అభివర్ణించారు. ఇండియా నుంచి మలేసియాకు చమురు, అల్యూమినియం, మాంసం, ఇనుము, స్టీల్, కాపర్, కొన్ని రకాల ఆర్గానిక్ కెమికల్స్, ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంట్ వంటివి ఎగుమతి అవుతున్నాయి. ఇక మలేసియా నుంచి పామాయిల్, కొన్ని రకాల ఆయిల్స్, పరిశ్రమల మెషినరీ వంటివి ఇండియా దిగుమతి చేసుకుంటోంది. మోదీ పర్యటనలో భాగంగా ఇరు దేశాలు కీలక ఒప్పందాలపై సంతకాలు చేస్తాయి.

# జూన్‌లోగా ఉక్రెయిన్-రష్యా యుద్ధానికి తెర

### అమెరికా డెడ్‌లైన్ విధించిందన్న జెలెన్ స్కీ



**న్యూయార్క్ ఫిబ్రవరి 07 (డ్రీమ్ టైమ్స్)**
ప్రపంచ దేశాలన్నిటినీ బెదిరింపులకూ గురిచేస్తూ వచ్చిన అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల కాలంలో దిగొస్తున్నారు. యుద్ధ ప్రేలాపనలు మాని శాంతి, సంధ్య వచనాలు వల్లిస్తున్నారు. ఈ క్రమంలోనే ఉక్రెయిన్- రష్యా యుద్ధం కూడా త్వరలోనే ముగియనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వాషింగ్టన్ మధ్యవర్తిత్వంలో అబుదాబీ వేదికగా ఉక్రెయిన్, రష్యా ప్రతినిధులు చర్చలు నిర్వహించారు. ఈ క్రమంలోనే ఉక్రెయిన్ అధ్యక్షులు జెలెన్‌స్కీ కీలక ప్రకటన చేశారు. ఈ ఏడాది జూన్‌లోగా యుద్ధం ముగింపుపై ఓ ఒప్పందానికి రావాలంటూ ఇరుపక్షాలకు అమెరికా డెడ్‌లైన్ విధించిందని ఆయన పేర్కొన్నారు. ఒకవేళ గడువులోగా లక్ష్యం నెరవేరక పోతే.. దాన్ని సాధించేందుకు ట్రంప్ యంత్రాంగం ఇరుపక్షాలపై ఒత్తిడి తీసుకొచ్చే అవకాశం ఉందని తెలిపారు. 'ఈ వేసవి ప్రారంభంలోగా యుద్ధాన్ని ముగించాలని అమెరికన్లు సూచించారు. జూన్ నాటికి అన్ని వ్యవహారాలను కొలిక్కి తీసుకురావాలని చెప్పారు. యుద్ధాన్ని తెరదించేందుకు అన్ని విధాలా సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో అన్ని కార్యక్రమాలకు సంబంధించి ఒక స్పష్టమైన షెడ్యూల్ కావాలన్నారు. దీని ప్రకారం సంబంధిత పక్షాలపై అమెరికా ఒత్తిడి తీసుకొచ్చే అవకాశం ఉంది" అని జెలెన్‌స్కీ మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. మూడో విడత చర్చలు అమెరికాలో నిర్వహించేందుకు ఆ దేశం ముందుకొచ్చిందని, దీనికి తమ తరఫున అంగీకా రం తెలిపినట్టు చెప్పారు. సుమారు నాలుగేండ్లుగా సాగుతున్న యుద్ధానికి తెరదించే ప్రయత్నాల్లో భాగంగా ఉక్రెయిన్, రష్యా ప్రతినిధులు ఇప్పటికే రెండుసార్లు సమావేశమయ్యారు. అబుదాబీ వేదికగా నిర్వహించిన రెండో విడత భేటీలో అమెరికా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్, ఆ దేశాధ్యక్షుడు ట్రంప్ అల్లుడు జేర్డ్ కుష్నర్ తదితరులు పాల్గొన్నారు. అయితే, ఇరుపక్షాలూ పరస్పరం ప్రత్యేకమైన డిమాండ్లను వీడకపోవడంతో ఎటువంటి పురోగతి లభించలేదు. డాన్‌బాస్ నుంచి వైదొలగాలని కీవ్‌పై మాస్కో ఒత్తిడి తెస్తోంది. ఈ షరతును ఎప్పటికీ అంగీకరించబోమని ఉక్రెయిన్ స్పష్టం చేస్తోంది.

# రోదసిలో పిల్లల్ని కనలేం!



**న్యూఢిల్లీ: ఫిబ్రవరి 07 (డ్రీమ్ టైమ్స్)**
చంద్రుడు, అంగారకుడిపైనా కాలనీలు ఏర్పాటు చేయాల నుకుంటున్న మానవుడు రోదసిలో పిల్లల్ని కనటంపైనా పరిశోధనలు సాగిస్తున్నాడు. సైంటిస్టులు, నిపుణులు చెబుతున్నదాని ప్రకారం రోదసి వాతావరణం పిల్లల్ని కనడానికి అనుకూలమైంది కాదని తేలింది.రేడియేషన్, ఒత్తిడి ప్రభావం ఎక్కువగా ఉండటం, గురుత్వాకర్షణ లేకపోవటం వంటివి సమస్యలున్నాయని 'ద జర్నల్ రిప్రొడక్టివ్ బయో మెడిసిన్ ఆన్‌లైన్' కథనం పేర్కొన్నది. మానవ పునరుత్పత్తిపై రేడియేషన్ ప్రభావాలు పూర్తిగా అర్థం కాలేదని, మరిన్ని అధ్యయనాలు అవసరమని పరిశోధకులు వెల్లడించారు.

# టర్కీ పై ఇండియన్స్ రివేంజ్..

మొదటి తరువాయి

జమ్మూ-కాశ్మీర్ అంశంలో పాకిస్తాన్‌కు టర్కీ మద్దతు తెలిపింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్తాన్‌కు టర్కీ ఆయుధ సామగ్రి అందించి సహాయం చేసింది. ఇలా ఇండియాకు వ్యతిరేకంగా టర్కీ వ్యవహరిస్తుండటంతో ఇండియా ప్రభుత్వంతోపాటు, ప్రజలు కూడా ఘాటుగా రియాక్టయ్యారు. ఇప్పటికే ఇరు దేశాల వాణిజ్య, వ్యాపార సంబంధాలు కొంత దెబ్బతిన్నాయి. ఇదే సమయంలో భారత సోషల్ మీడియాలో టర్కీ వ్యతిరేక ఉద్యమం ప్రారంభమైంది. టర్కీ ఉత్పత్తులు నిషేధించాలని, టర్కీకి పర్యటనలను భారతీయులు మానుకోవాలని సోషల్ మీడియాలో 'బాయ్‌కాట్ టర్కీ' పేరుతో ఉద్యమం నడిచింది. టర్కీ వైఖరితోపాటు, ఇండియన్ సోషల్ మీడియా ప్రభావం వల్లే కావొచ్చు.. 2025లో ఇండియా నుంచి టర్కీ వెళ్లే ప్రయాణికుల సంఖ్య 25 శాతం తగ్గింది. 2024లో 330,985 మంది భారతీయులు టర్కీ వెళ్లగా.. 2025లో 250,762 మంది మాత్రమే టర్కీ వెళ్లారు. ఇందులో వ్యాపారాల కోసం, వినోదం కోసం, అలాగే ఇతర అన్ని అవసరాల కోసం వెళ్లిన వారు ఉన్నారు. టర్కీకి వచ్చే విదేశీ పర్యాటకుల శాతంలో భారతీయుల వాటా తక్కువే కావొచ్చు. కానీ, ఆ దేశంపై మన ప్రభావం మాత్రం ఉంది. మరోవైపు టర్కీ ఉత్పత్తుల్ని కూడా నిషేధించాలని, వాటిని కొనుగోలు చేయకూడదని కూడా అప్పట్లో సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. దీంతో ఆ దేశం నుంచి ఇండియా దిగుమతులు కొంతమేర తగ్గాయి. ఇక.. పహల్గాంలో జరిగిన ఉగ్ర దాడికి వ్యతిరేకంగా పాకిస్తాన్‌పై ఇండియా చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను టర్కీ, అజర్ బైజాన్ వ్యతిరేకించాయి. ఈ అంశంలో పాకిస్తాన్‌కు మద్దతు ప్రకటించాయి.

# మరో ట్రావెల్స్ బస్సు 'టెర్రర్'!

మొదటి తరువాయి

ఇంజన్ వద్ద దట్టంగా పొగలు, మంటలు రావడం ప్రారంభమయ్యాయి. దీన్ని డ్రైవర్ మామిడాల చంద్రమౌళి, క్లీనర్ సైడ్ మిర్రర్ ద్వారా గమనించారు. వెంటనే బస్సును రోడ్డు మార్జిన్‌లో నిలిపి, ప్రయాణికులను అప్రమత్తం చేశారు. దీంతో అందరూ బస్సు నుంచి కిందకు దిగిపోయారు. సైడ్ బాక్సుల్లోని లగేజీ కూడా తీసుకున్నారు. తర్వాత మంటలు బస్సును చుట్టుముట్టాయి. స్లీపర్ కావటంతో మంటలు వేగంగా వ్యాపించాయి. బస్సు వెనుక, పై భాగాలు పూర్తిగా కాలిపోయాయి. సమాచారం అందుకున్న వెంటనే కంచికచర్ల, నందిగామ, టోల్‌గేట్ అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని, మంటలను అదుపు చేశారు. పోలీస్, రవాణా శాఖల అధికారులు ఘటనా స్థలాన్ని సందర్శించారు. షార్ట్ సర్క్యూట్ లేదా ఇంజన్‌లో తలెత్తిన లోపం వల్ల మంటలు వ్యాపించి ఉంటాయని భావిస్తున్నారు.

# మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

**బస్తర్ జిల్లాలో లొంగిపోయిన 51మంది మావోలు**
**వీరిపై రూ.1.61 కోట్ల రివార్డు**




రాయపూర్,

మావోయిస్టులకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్ జిల్లా బస్తర్ డివిజన్‌లో 51 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిపై రూ.1.61 కోట్ల రివార్డు ఉంది. వీరంతా బస్తర్ ఎస్పీ జితేందర్ యాదవ్ సమక్షంలో శనివారంనాడు లొంగిపోయారు. బస్తర్ జిల్లా ప్రధాన కార్యాలయమైన జగదల్‌పూర్‌లో బస్తర్ పాండుమ్ 2026 ఫెస్టివల్ ప్రారంభోత్సవానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, కేంద్ర మంత్రి అమిత్‌షా రాయపూర్ వచ్చిన రోజునే ఇంత పెద్దసంఖ్యలో మావోయిస్టులు లొంగిపోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. , జిజాపూర్ జిల్లాలో 20 మంది మహిళా క్యాడర్‌తో సహా 30 మంది మావోయిస్టులు లొంగిపోయారని, మరో 21 మంది సుక్మా జిల్లాలో లొంగిపోయారని ఎస్పీ సుందరరాజ్ తెలిపారు. వీరిలో 14 మంది మహిళా క్యాడర్ ఉన్నారని చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టుల నుంచి కాడర్గక్స్ వైర్‌లు, జెలటిన్ స్టిక్‌లో స్వాధీనం చేసుకున్నామన్నారు. లొంగిపోయిన ప్రతి మావోయిస్టుకు 50 వేల తక్షణ ఆర్థిక సాయం అందిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పునరావాస చర్యలతో స్వచ్ఛందంగా వీరంతా లొంగిపోయినట్టు చెప్పారు. కాగా, తక్కిన మావోయిస్టు క్యాడర్ కూడా హింసను విడనాడి జనజీవన స్రవంతిలో కలవాలని, వారికి భద్రత, గౌరవంగా జీవించేందుకు అవసరమైన పునరావసం కల్పిస్తామని సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్ కోరారు.

# పంచాయతీ పోరుకు సర్కారు సన్నద్ధం

మొదటి తరువాయి




అందుకు డెడికేటెడ్ కమిషన్ వేయాల్సి ఉంది. మరోవైపు మార్చి నెలాఖరుకు ప్రస్తుతమున్న రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని పదవీ కాలం ముగియనుంది. ఈ లోపు కొత్త రాష్ట్ర ఎన్నికల కమిషన్ నియామకానికి నోటిఫికేషన్ జారీ చేయాలి. ఈ ప్రక్రియలు పూర్తికావడానికి మరింత సమయం పట్టే అవకాశం ఉంది.

# క్వాంటమ్ గేమ్ చేంజర్

మొదటి తరువాయి

ఐక్య రాజ్యసమితి ఈ ఏడాదిని ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ క్వాంటమ్ సైన్స్ అండ్ టెక్నాలజీగా ప్రకటించింది. ప్రపంచ వ్యాప్తంగా సాంకేతిక సామర్థ్యాలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ రంగానికి మంచి భవిష్యత్తు ఉంది." అని చంద్రబాబు పేర్కొన్నారు. ఇంకా ఆయన ఏమన్నారంటే.

**నిన్న ఐటీ.. నేడు ఏఐ, క్వాంటమ్‌లదే భవిష్యత్తు**

"గతంలో వ్యవసాయ, పారిశ్రామిక విప్లవాలను అందుకోలేకపోయాం. ఐటీ రంగాన్ని మాత్రం దక్కించుకున్నాం. ఇప్పుడు ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్‌లను సాధించుకోగలుగుతున్నాం. సాంకేతిక విప్లవాన్ని ఆదరించే ప్రధాని నరేంద్రమోదీ ఉండటం ఈ క్రమాన్ని వేగవంతం చేస్తోంది. సాంకేతికతను అందిపుచ్చుకున్న దేశానిదే భవిష్యత్తు. క్వాంటమ్ ఆకృతులు, ఉత్పత్తులు, ఇంటిలెక్చుయల్ ప్రాపర్టీసకు అమరావతి కేంద్రం కానుంది. డిఫెన్స్, హెల్త్‌కేర్, ఎనర్జీ, ఫైనాన్స్, క్లైమెట్ మోనెటరింగ్‌కు అమరావతి గమ్యస్థానం కానుంది. ఇప్పటిదాకా అమెరికాలోని సిలికాన్ వ్యాలీ గురించి మాట్లాడేవారు. భవిష్యత్తులో అందరూ అమరావతి క్వాంటమ్ వ్యాలీ గురించే మాట్లాడతారు. ఈ రంగంలో ప్రపంచ శ్రేణి టెక్నాలజీ నగరంగా అమరావతి మారనుంది. భారత్‌లోనే మొదటి 133 క్యూబిట్ క్వాంటమ్ కంప్యూటర్ కేంద్రాన్ని ఇక్కడ ఐబీఎంటీసీఎస్, ఎల్ అండ్ టీ ఏర్పాటుచేస్తున్నాయి."

**2030 నాటికి 2.50 లక్షల మంది నిపుణులే లక్ష్యం**

"ప్రధాని మోదీ ఆధునిక సాంకేతికతను బాగా అర్థం చేసుకున్నారు. సరైన సమయంలో సరైన వ్యక్తి సరైన చోట ప్రధానిగా ఉన్నారు. కేంద్రం ప్రారంభించిన క్వాంటమ్ కంప్యూటింగ్ విప్లవాన్ని రాష్ట్రం అందిపుచ్చుకుంది. తక్కువ సమయంలోనే వీటి ఏర్పాటుకు ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ సంస్థలు ముందుకు వచ్చాయి. ఈ ఏడాది డిసెంబరు నుంచి రాష్ట్రంలో తొలి క్వాంటమ్ కంప్యూటర్ పనిచేయడం ప్రారంభిస్తుంది. వీటిని 65 శాతం మేర దేశంలోనే తయారుచేస్తాం. ఈ రంగంలో నోబెల్ బహుమతి సాధించేవారికి రూ.100 కోట్లను పురస్కారంగా అందిస్తాం. 2030 నాటికి రెండున్నర లక్షల నిపుణులు ఇక్కడ పనిచేయడానికి అవసరం. ఇందులోభాగంగా వైజర్ సంస్థ ఇచ్చిన శిక్షణను యాభైవేలమంది ఇంజనీరింగ్ విద్యార్థులు పొందారు. దశల వారీగా 35 లక్షల మంది విద్యార్థులకు శిక్షణ ఇవ్వడాన్ని ఆ సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. దీనిపై ఐఐటీ మద్రాసు అడ్వాన్స్‌డ్ కోర్సుల కోసం దేశవ్యాప్తంగా 2.06 లక్షల మంది తమ పేరు నమోదు చేయించుకున్నారు. ఇక ప్రపంచవ్యాపంగా ఈ రంగంలో 50 లక్షల మంది శిక్షణ పొందుతుంటే, అందులో పది లక్షల మంది ఆంధ్రా యువకులే ఉన్నారు. ఐఎస్బీ తరహాలోనే ఏఐ లివింగ్ వర్సిటీని ఏర్పాటు చేస్తున్నాం. ఏఐ, క్వాంటమ్ అవసరాల కోసం అమరావతిలో వర్సిటీని ఏర్పాటుచేస్తున్నాం. ప్రస్తుతం మేధా టవర్స్‌లో వీటిని తాత్కాలికంగా ప్రారంభిస్తున్నాం. త్వరలోనే శాశ్వత భవనాలను నిర్మిస్తాం. రాష్ట్రంలో ఏఐ లివింగ్ ల్యాబ్స్ వర్సిటీతో పాటు స్పేస్ టెక్నాలజీ వర్సిటీని కూడా ఏర్పాటు చేస్తున్నాం. ఔషధాల ఆవిష్కరణ, వ్యక్తిగత ఆరోగ్యం, వాతావరణ అంచనాలు, క్రాప్ ప్లానింగ్, వాటర్ మేనేజ్‌మెంట్, పంటల ఉత్పత్తులు తదితర అంశాల్లో క్వాంటమ్ కంప్యూటింగ్‌ను వినియోగిస్తాం. అమరావతి డీప్ టెక్నాలజీ ప్రయాణంలో విద్యార్థులు భాగస్వాములు కావాలి" అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

# తిరుపతి పోలీస్ బాస్..సుడిగాలి పర్యటన

మొదటి తరువాయి

రోడ్డు ప్రమాదాల నివారణ పై ఎస్సై నాయుడుకు స్థానిక అధికారులకు సూచనలు ఇచ్చారు. అక్కడికి వచ్చిన ప్రజలతో పలు విషయాలు చర్చించారు. అనంతరం ఆయన పుల్లంపేట పోలీస్ స్టేషన్ కు చేరుకున్నారు. జాతీయ రహదారి కి అనుబంధంగా ఉన్న ఆ పోలీస్ స్టేషన్ లో కూడా స్థానిక ఎస్సైకి పలు జాగ్రత్తలు వివరించారు. శాంతిభద్రతల పర్యవేక్షణతో పాటు ప్రజా సంబంధాలు ఎలా ఉండాలో చెప్పారు. ఫ్రెండ్లీ పోలీస్ ఆవశ్యకతను వివరించారు. అనంతరం పెనగలూరు పోలీస్ స్టేషన్ కు చేరుకొని ఎస్సై రఘు ఆధ్వర్యంలో ఆ పోలీస్ స్టేషన్ సిబ్బంది అందించిన స్వాగతాన్ని అందుకున్నారు. అక్కడ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. స్థానిక నాయకులతోనూ సిబ్బందితో మాట్లాడారు. అనంతరం ఎస్పీ సుబ్బరాయుడు చిట్వేలు పోలీస్ స్టేషన్ కు చేరుకున్నారు.

**చిట్వేల్ పోలీస్ స్టేషన్ భవనం పైకి ఎక్కి**

తన సుడిగాలి పర్యటనలో భాగంగా తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు చిట్వేలి పోలీస్ స్టేషన్లో అరగంటకు పైగా ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన 1901 లో నిర్మించిన ప్రస్తుత పోలీస్ స్టేషన్ భవనాన్ని కూలంకషంగా



చిట్వేలి పోలీస్ స్టేషన్ భవనం ఎక్కి దిగుతూ

పరిశీలించారు. పాత నిర్మాణంతో ఉన్న ఆ భవనం పైకి ఎక్కి పరిస్థితిని పర్యవేక్షించారు. అనంతరం స్టేషన్ ఎస్ఐ వినోద్ తో పాటు సిబ్బందితో మాట్లాడారు. అక్కడికి వచ్చిన ప్రజలతోనూ ప్రజా ప్రతినిధులతోనూ ఎస్పీ సుబ్బరాయుడు మాట్లాడారు.

**పాత్రికేయులకు హెల్మెట్లను పంచుతూ**

ముందుగా రైల్వే కోడూరు చేరుకున్న ఎస్పీ సుబ్బరాయుడు అక్కడ స్థానిక ప్రజలతో పాటు అమరరాజా కంపెనీ వారి సహకారంతో అందించిన హెల్మెట్లను స్థానిక పాత్రికేయులకు కూడా అందించారు. ఈ కార్యక్రమానికి రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఐదు మండలాల పాత్రికేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అందరినీ పరిచయం చేసుకున్న ఎస్పీ సుబ్బరాయుడు శాంతిభద్రతల పర్యవేక్షణలో భాగస్వాములు కావాలని విలేకరులకు పిలుపునిచ్చారు. మొత్తంగా చూస్తే శనివారం ఆయన రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఐదు మండలాలను సుడిగాలి పర్యటన చేసి స్థానిక అధికారులతో మమేకమయ్యారు. రైల్వే కోడూరులో టిడిపి నియోజకవర్గ యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అమెరికాతో ఒప్పందం మనకే నష్టం

**మన రైతులకు తీరని అన్యాయం జరగనుంది**
**ఎక్స్ వేదికగా కాంగ్రెస్ జైరామ్ రమేశ్ విమర్శలు**



న్యూఢిల్లీ

భారత్ అమెరికాతో చేసుకున్న వాణిజ్య ఒప్పందంపై కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ కేంద్రాన్ని తీవ్రంగా విమర్శించారు. అమెరికా వ్యవసాయోత్పత్తులపై భారత్ దిగుమతి సుంకాల్ని తగ్గించడం వల్ల అమెరికా రైతులకే ప్రయోజనం చేకూరుతుందని ఆయన అన్నారు. ఈ మేరకు ఆయన శనివారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. 'ఇటీవల విడుదల చేసిన అమెరికా- భారత్ సంయుక్త ప్రకటనలో.. ఆ ఒప్పందంకి సంబంధంచిన వివరాలేమీ లేవు. భారత్ ఇకపై రష్యా నుంచి చమురును దిగుమతి చేసుకోదనే విషయం మాత్రం స్పష్టంగా తెలుస్తుంది. అలాగే రష్యా నుండి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా చమురు కొనుగోలు చేస్తే 25 శాతం జరిమానాను భారత్‌పై తిరిగి విధించ్చని అమెరికా ప్రకటించింది' అని రమేష్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోడిని ఆయన విమర్శించారు. ట్రంప్‌తో మోడీ దిగిన ఫొటోలను ప్రస్తావిస్తూ.. 'ఫొటో ఆప్స్ భారతదేశానికి పెద్దగా ప్రయోజనం చేకూర్చలేదని, దౌత్య వైఫల్యాన్ని సూచిస్తున్నాయని ఆయన అన్నారు. భారతీయ రైతులను పణంగా పెట్టి అమెరికన్ రైతులకు సహాయం చేయడానికి భారతదేశం దిగుమతి సుంకాలను తగ్గిస్తుంది. ఈ ఒప్పందంతో అమెరికా నుండి భారత్ వార్షిక దిగుమతులు మూడురెట్లు పెరుగుతాయి. మన దీర్ఘకాల వస్తువుల వాణిజ్య మిగులు తుడిచిపెట్టుకుపోతుంది. భారత్ నుంచి అమెరికాకు ఐటి, ఇతర సేవల ఎగుమతులపై తీవ్ర అనిశ్చితి కొనసాగుతుంది. అలాగే అమెరికాకు ఎగుమతులు చేసే భారత్ వస్తువులపై గతకంటే ఎక్కువ సుంకాలు విధిస్తారు. దీన్నిబట్టి చూస్తే.. ట్రంప్‌ను చేసుకున్న కౌగిలింతలు, దిగిన ఫొటోలు పెద్దగా ఫలించలేదు. నమస్తే ట్రంప్.. హౌడీ మోడీపై స్కోర్ చేసింది. స్నేహితుడు ఇకపై స్నేహితుడు కాదు అని జైరాం రమేశ్ అన్నారు.

# విద్యతో పాటు సంస్కారం కూడా నేర్పండి

**పిల్లలను తీర్చిదిద్దే బాధ్యత విద్యాలయాలదే**
**మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు**



విశాఖపట్నం

విద్యాసంస్థల్లో పిల్లలకు విద్యతో పాటు సంస్కారాన్ని కూడా నేర్పించాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. పిల్లలను సంస్కారవంతులుగా తీర్చిదిద్దే బాధ్యత విద్యాలయాలపై ఉందన్నారు. చదువు అంటే కేవలం ఉద్యోగం సంపాదించడమే కాదని, సమాజానికి ఉపయోగపడే మంచి వ్యక్తులుగా విద్యార్థులు ఎదగాలని సూచించారు. అభివృద్ధి అంటే భవనాలు కట్టడం మాత్రమే కాదని, ప్రకృతిని కాపాడుకునే బాధ్యత కూడా అందరిపై ఉందన్నారు. పెందుర్తిలోని బాలాజీ హై ఫీల్డ్స్ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం.. భారతదేశమని అన్నారు వెంకయ్యనాయుడు. ఈ మధ్యకాలంలో కొంతమంది నాయకులు విర్రవీగుతూ బూతులు తిడుతున్నారని విమర్శించారు. అలాంటి వారికి ప్రజలు పోలింగ్ బూత్‌లోనే తగిన సమాధానం చెప్పాలన్నారు. రాజకీయ నాయకులకు బూతులు మాట్లాడటం ఒక ఫ్యాషన్‌లా మారిపోయిందని మండిపడ్డారు. ఎంత ఎక్కువ బూతులు మాట్లాడితే అంత పబ్లిసిటీ వస్తుందని కొందరు భావిస్తున్నారని విమర్శించారు. రాజకీయ నాయకులు అందరికీ ఆదర్శంగా ఉండాలని మాజీ ఉపరాష్ట్రపతి సూచించారు. కార్యక్రమంలో పెందుర్తి శాసనసభ్యులు కంచికల రమేశ్ బాబు, విశాఖపట్నం మేయర్ పీల శ్రీనివాస్‌లతో పాల్గొన్నారు. ఇందులో భాగంగా స్కూల్ పిల్లలతో కొంతసేపు సరదాగా మాట్లాడిన మాజీ ఉపరాష్ట్రపతి.. ఆ తర్వాత స్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు.

# సంపాదకీయం

## విపక్షంగా కాంగ్రెస్ వైఫల్యం

దేశంలో రాజకీయ నేతలు బానిస భాజాలంతో బతుకుతున్నారు. అధికారపక్షంపై బట్టకాల్చి మీద పడేస్తే.. తరవాత అధకారం మనదే అన్న ధోరణిలో ఉన్నారు. ఎవరి లక్ష్యమైనా అధికారమే. అధికారంలో ఉన్నవారు దానిని కాపాడుకునే ప్రయత్నం..లేనివారు అధికారంలోకి వచ్చే ప్రయత్నాల్లో విన్యాసాలు చేస్తున్నారు. తాజాగా ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ఎవరి పేరుందో వెతికి మరీ విమర్శలకు దిగుతున్నారు. కాంగ్రెస్, కమ్యూనిస్టులు ఇందులో ముందున్నారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతన్న వేళ సమస్యలపై పోరాటం ఆపేశారు. ప్రజల పక్షాలన పోరాడలేక చతికిల పడ్డారు. పార్లమెంట్‌కు రావడం గోల చేయడం, వాకౌట్ చేయడం ఇదీ విపక్షాలు అలవాటు చేసున్న నమూనా. అధికార బిజెపి ఏదయితే కోరుకుంటుందో అదే చేస్తున్నారు. మనదేశంలో జరిగిన దారుణ ఘటనలకు సంబంధించి కాశ్మీర్ ఫైల్స్, కేరళ ఫైల్స్‌పై చర్చ అసవరం లేదు. దేశంలో జరుగుతున్న సమస్యలపై చర్చ పట్టదు. ఉపాధిపతకానికి గాంధీ పేరు తొలగించారని ఆందోళన చేస్తారు. ఇది ప్రజలకు కూడాగుడ్డా పెట్టేది కాదు. నిజానికి ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో రాహుల్ ఓ అసమర్థ నేత అని ఉంది. అది నిజమే అన్నట్లుగా గత పదేళ్లుగా రాహుల్ ప్రజల సమస్యలపై ఒక్కటంటే ఒక్క పోరాటం చేయలేదు. పార్లమెంట్‌లో పోరాడడం లేదు. నాయకత్వ లక్షణాలను పుణికిపుచ్చుకోవడం లేదు. అందుకే కాంగ్రెస్ పార్టీకి ఏమైంది అన్న ఆందోళన కలుగుతోంది. నాయకత్వ సమస్య ఈ పార్టీని పట్టిపీడిస్తున్నది. సుదీర్ఘ కాలం అధికారంలో కొనసాగిన ఆ పార్టీ నాయకత్వం ఇప్పుడు వెలవెలబోవడానికి కారణం కేవలం రాహుల్ అన్నదే గుర్తించాలి. కాంగ్రెస్ పార్టీ జవసత్వాలు పొందడానికి కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు రాహుల్ పాదయాత్ర చేసి ఇప్పుడేమో అచేతనంగా ఉండిపోయారు. పార్టీ జవసత్వాలు కోల్పోవడానికి ఆ పార్టీ నాయకత్వం అనుసరిస్తున్న విధానాలే కారణమని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. నవతరం ఆశిస్తున్నది ఏమిటో గుర్తించి అందుకు అనుగుణంగా పార్టీని తీర్చిదిద్దడంలో, విధానాల రూపకల్పనలో కాంగ్రెస్ నాయకత్వం పూర్తిగా విఫలమవుతోంది. వరుస ఓటములతో పార్టీ భవిష్యత్తు మసకబారిన సమయంలో పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసేందుకు కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ పెద్దగా కార్యాచరణ చూపడం లేదు. మోడీ వైపల్యాలను ఎండగట్టడానికి పార్లమెంట్ మంచి వేదిక. పార్లమెంటులో వివిధ అంశాలను లేవనెత్తి వాటిపై చర్చించే అవకాశం ఉంటుంది. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం కావచ్చు, బడ్జెట్ ప్రసంగం కావచ్చు...వీటిపై చర్చలో ప్రభుత్వ విధానాలను ఏకిపారేయవచ్చు. కానీ దానిని ఉపయోగించు కోవడంలో విపక్షనేతగా రాహుల్ పూర్తిగా విఫలం అయ్యారనే చెప్పాలి. సంబంధం లేని మాజీ ఆర్మీ చీఫ్ నరవాణెళి రాతలను ప్రస్తావిచడం ద్వారా అభాసుపాలయ్యారు. ఎందుకంటే ఆ పుస్తకం ఇంకా అచ్చు కాలేదు. ఇలా వరుస వైఫల్యాలను చూసిన తరవాత కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తు ఉంటుందన్న నమ్మకం కలగడం లేదు. 75 ఏళ్లకు చేరువలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పోటీపడటంలో 50 ఏళ్లు పైబడిన రాహుల్‌గాంధీ ఎందుకు వెనుకబడుతున్నారు. ప్రజలు ఏమి కోరుకుంటున్నారన్నది పట్టించుకోవడం లేదు. వారి ఆలోచన ల్లో వచ్చిన మార్పు ఏమిటి అన్నది పసిగట్టలేకపోవడమే కారణంగా కనిపిస్తోంది. ప్రజల ఆలోచనల్లో వస్తున్న మార్పును గుర్తించడానికి నిరాకరిస్తూ తుప్పు పట్టిన భావజాలాన్నే కొనసాగించడం వల్లనే కమ్యూనిస్టు పార్టీలు అంతర్థానం అయ్యాయి. వారు ఇప్పటికీ అది గమనించడం లేదు. అమెరికాతో ఒప్పందాన్ని కూడా వ్యతిరేకించడమంటే అంతకు మించిన దౌర్భాగ్యం మరోటి లేదు. ప్రపంచంలో మనదేశం మనుగడ సాగించాలంటే ఒప్పందాలు తప్పవు. ట్రంప్ బెదరింపుల కారణంగా ఇంతకాలం మోడీ నిశ్శబ్దంగా ఉన్నారు. ఇప్పుడు ఒప్పందానికి ఓకే చెప్పిన తరవాత కాంగ్రెస్, కమ్యూనిస్టులు విమర్శలు చేస్తున్నారు. ఇదే వారి నాయకత్వ లోపానికి, అంతర్జాతీయ అవగాహన లేదనడానకి నిదర్శనంగా చూడాలి. ప్రపంచీకరణ కారణంగా కష్టపడే వారికి ఉపాధి అవకాశాలకు కొదవ లేదు. జీవన ప్రమాణాలు కూడా మెరుగుపడ్డాయి. ఫలితంగా మనవాళ్లు ఏదేశమైన వెళ్లి పనిచేసుకో గలుగుతున్నారు. రాజకీయ పార్టీలు ప్రపంచ పరిణామాలకు అనుగుణంగా సాగాలి. అవి మన ప్రజలకు ఎలా ఉపయోగమో ఆలోచన చేయాలి. అలా చేయకపోవడం వల్లనే కాంగ్రెస్, కమ్యూనిస్టులు కాలక్రమంలో మెజారిటీ ప్రజలకు దూరమయ్యారు. యువతరానికి పూర్తిగా దూరమయ్యారు. కాంగ్రెస్ పార్టీలో ఆలోచనా పరులు లోపించారు. ఒకరిద్దరు రాహుల్‌ను కంట్రోల్ చేస్తున్నారు. అందుకే ఆయన ఆలోచనలు ఎంతసేపు మోడీని దింపడమెలా అన్న ధోరణిలో సాగుతున్నారు. మోడీని దింపేముందు మోడీ పనులను నిలదీవ ప్రయత్నాలు చేయడం లేదు. మోడీని దోషజగా నిలబెట్టే యత్నాలు చేయడం లేదు. తొలి తరం కాంగ్రెస్ నాయకత్వం అప్పటి పరిస్థితులకు అనుగుణంగా ప్రభుత్వ రంగాన్ని ప్రోత్సహించింది. ఆ తర్వాత దశలో ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రైవేటీకరణను ప్రోత్సహించారు. పివి నరసింహారావు సంస్కరణ పుణ్యమా అని ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే పేదల సంక్షేమం చేపట్టవచ్చని నమ్మారు. సుదీర్ఘకాలం అధికారంలో కొనసాగి, మళ్లీ అధికారంలోకి రావాలనుకుంటున్న పార్టీ నాయకుడి చర్యలు కాలానుగుణంగా ఉండడం లేదు. ముత్తాత జవహర్‌లాల్ నెహ్రూ, నాయనమ్మ ఇందిరాగాంధీ, తండ్రి రాజీవ్‌గాంధీ, పివి నరసింహారావు, మన్మోహన్ సింగ్‌లు అనుసరించిన విధానాలను రాహుల్‌గాంధీ అధ్యయనం చేయకపోవడం వల్ల దౌర్భాగ్యంగా చూడాలి. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ ప్రజల మనోభావాలకు అనుగుణంగా వ్యూహ రచన చేస్తూ భారతీయ జనతా పార్టీని విజయపథంలో నిలబెడుతున్నారు. '75 ఏళ్ల వయసులో కూడా ప్రధాని మోదీ యువతను ఆకర్షించడానికి కారణం ఏమిటన్నది ఆలోచన చేస్తున్నారు. కాంగ్రెస్ తన నాయకత్వ పటిమను బలపర్చుకోకుంటే రాణించడం కలష్టమన్న విషయం రాహుల్ ఎంత తొందరగా గుర్తిస్తే అంతమంచిది.

# రైతులకు అందుబాటులో డ్రోన్ సేవలు

- జిల్లా కలెక్టర్ రాజకుమారి
- డ్రోన్ సేవల పోస్టర్లు ఆవిష్కరణ



**నంద్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 7 (డ్రీమ్ టైమ్స్):** క్యాబ్ బుక్ చేసుకున్నంత సులభంగా వ్యవసాయ అవసరాల కోసం డ్రోన్ సేవలను వినియోగించుకోవచ్చని జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి తెలిపారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో డ్రోన్ సేవలకు సంబంధించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ప్లే స్టోర్‌లో అందుబాటులో ఉన్న "యుబరైజేషన్ ఆఫ్ కిసాన్ డ్రోన్స్" యాప్ లేదా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి డ్రోన్ సేవలను సులభంగా బుక్ చేసుకోవచ్చని తెలిపారు. డ్రోన్ సేవలతో పురుగుమందులు, ఎరువులు, విత్తనాలను వ్యవసాయ భూములపై చల్లే సౌకర్యం ఉందని, దీని వల్ల సమయం, కూలీల వ్యయం గణనీయంగా ఆదా అవుతుందని పేర్కొన్నారు. ఒకే యాప్‌లో అనేక వ్యవసాయ సేవలు పొందే వీలుందని తెలిపారు. రైతులకు మరింత సౌలభ్యం కల్పించే దిశగా ప్రతి ప్రాంతంలో అద్దెకు డ్రోన్ సేవలు అందుబాటులో ఉండేలా అవసరమైన చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# ఇంటర్ పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

= జిల్లాలో 55 కేంద్రాల్లో పరీక్షల నిర్వహణ
= సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు




**నంద్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 07 (డ్రీమ్ టైమ్స్)**
ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టంగా నిర్వహించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో అదనపు ఎస్పీ యుగంధర్ బాబు, డీఆర్ఓ రాము నాయక్, మున్సిపల్ కమిషనర్ శేషన్న, డీఈఓ జనార్దన్ రెడ్డి, డీఐఓ శంకర్ నాయక్, జిల్లా కార్మిక అధికారి బషీరున్నిసా, ఎస్ఎస్ఎ పీఓ నిత్యానంద రాజు, డీఈసీ సభ్యులు సునీత, సుంకన్న, మద్దిలేటి స్వామి, రమణ, శ్రీకాంత్, జీవన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 23 నుంచి మార్చి 24వ తేదీ వరకు జరిగే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో అన్ని పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్‌ను అమలు చేయాలని, ఫ్లయింగ్ స్క్వాడ్‌లకు డిప్యూటీ తహశీల్దార్లను కేటాయించాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలోని 55 పరీక్షా కేంద్రాల్లో ఫస్ట్ ఎయిడ్ కిట్లు ఏర్పాటు చేయాలని, అలాగే పరీక్షా కేంద్రాల పరిసరాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టాలని సూచించారు. ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు 15,443 మంది, రెండో సంవత్సరం పరీక్షలకు 14,424 మంది విద్యార్థులు హాజరు కానున్నారని, మొత్తం 29,867 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్షా కేంద్రాల్లో తగినంత లైటింగ్, తాగునీటి సౌకర్యాలు కల్పించాలని, మాల్ ప్రాక్టీస్‌కు అవకాశం లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పరీక్ష గదిలో గోడ గడియారం ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు సమయానికి చేరుకునేలా ఆర్టీసీ బస్సు సౌకర్యాలు కల్పించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. రహదారులకు సమీపంలో ఉన్న పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. పరీక్షలు ముగిసిన వెంటనే సమాధాన పత్రాలను భద్రతతో పోస్టు కార్యాలయాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని పోస్టల్ శాఖ అధికారులను ఆదేశించారు. అదనపు ఎస్పీ యుగంధర్ బాబు మాట్లాడుతూ ప్రశ్న పత్రాల సెట్టు నెంబర్లు అందిన వెంటనే పోలీసు ఎస్కార్ట్‌తో పరీక్షా కేంద్రాలకు ప్రశ్న పత్రాలు తరలించే ఏర్పాట్లు చేపడతామని తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్‌ను పకడ్బందీగా అమలు చేస్తామన్నారు.

# దేవుడికి ద్రోహం.. కల్తీ లడ్డు కారకులకు శాపం

- తప్పు చేసిన వారిలో భయం
- జనసేన రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ




**కడప బ్యూరో (డ్రీం టైమ్స్)**
కలియుగ దైవంగా పేరుగాంచిన తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య ప్రసాదమైన లడ్డూను కల్తీ చేసిన వారి పాపం శాపంగా మారుతుందని జనసేన రాజంపేట పార్లమెంటు నియోజకవర్గ సమన్వయకర్త అతికారి కృష్ణ అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు కల్తీపై సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, నిర్వహించిన విలేకరుల సమావేశంపై వైసీపీ నేతలు కిష్టానుసారంగా మాట్లాడటాన్ని ఆయన తప్పు పట్టారు. ఈ సందర్భంగా శనివారం రాజంపేట జనసేన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ తిరుమల తిరుపతి లడ్డు కల్తీపై సభ్య సమాజంలోని ప్రజలు రన్నారు. ఢిల్లీలో మాజీ టీటీడీ చైర్మన్, వైసీపీ ఎంపీ వై వి సుబ్బారెడ్డి మీడియాతో మాట్లాడుతున్న సందర్భంలో వారి నోటి నుండి శ్రీవారే నిజాలు ప్రజలకు తెలిసేలాగా చేశారని స్పష్టం చేశారు. గతంలో వైసీపీ నేతలు కడపలో వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి బాబాయ్ నీ చంపి గుండెపోటు అని చెప్పారన్నారు. తర్వాత హత్య అని తెలిసిన తరువాత ప్రభుత్వంపై వేశారని గుర్తు చేశారు. ఈ సంఘటనలు దృష్టిలో ఉంచుకొని, తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డు కల్తీ అయ్యిందని చెప్పిన వైవి సుబ్బారెడ్డికి కూటమి ప్రభుత్వం స్పందించి ఆయనకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. టీటీడీ కల్తీ లడ్డూల్లో 58 లక్షల 70 వేల కేజీలు నెయ్యి సరఫరాలో అధిక శాతం పామాయిల్ వాడారని, ఇందులో లక్షల కేజీలు యాంటీ ఆక్సైడ్స్, ఈస్టర్స్, మోనో గ్లిజరిట్ రసాయనాలను ఉపయోగించి లడ్డూలు తయారు చేసినట్లు కేంద్ర ప్రభుత్వం సంస్థ అయ్యిన ఎన్ డి బి బి తన నివేదికలో వెల్లడించదని తెలిపారు. గత ప్రభుత్వం వైసీపీ హయాంలో దోచుకోవడానికి మద్యం, ఇసుక, రేషన్ బియ్యం చివరికి శ్రీవారి ప్రసాదాన్ని కూడా కల్తీ చేయడం హిందువుల మనోభావాలను దెబ్బతీసే పనేనన్నారు.అంత ధైర్యం ఎక్కడినుండి వచ్చిందో అర్థం కావడం లేదు అన్నారు. కలియుగ దైవం వెంకటేశ్వర స్వామితో పెట్టుకున్న వారికి పుట్టగతులు ఉండవన్నారు. సకల శాఖ మంత్రి పంపించే స్క్రిప్ట్ వైసీపీ నేతలు చదివే పరిస్థితి నెలకొందని అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల లైటింగ్ విషయంలో కూడా గత ప్రభుత్వం సిలువ ఆకారం వచ్చే విధంగా వేసినప్పుడు అక్కడ ఉన్న శ్రీవారి భక్తులు ప్రతిఘటించడంతో టీటీడీ అధికారులు స్పందించి సిలువ లైటింగ్ తీసివేశారని గుర్తు చేశారు. స్థాయి మించి మాట్లాడిన అంబటి రాంబాబు అంబటి రాంబాబు తన స్థాయిని మించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను మాట్లాడారన్నారు. అంబటి వ్యాఖ్యలపై కృష్ణ ఘాటుగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా జనసేన నాయకులు జీవి రమణ , గీతాంజలి విద్యాసంస్థలు అధినేత ఎస్ వి రమణ , ఒంటిమిట్ట సింగిల్ విండో చైర్మన్ జయ కృష్ణ , సిద్ధవటం మార్కెట్ యార్డ్ చైర్మన్ భర్త శ్రీకాంత్ , జనసేన రాజంపేట నాయకులు గ్రానైట్ నరసింహ, బండారు బాలయ్య, కోరముట్ల హరి , ఒంటిమిట్ట నాయకులు మల్లేశ్వర రెడ్డి, నిత్యానంద రెడ్డి, కత్తి అయ్యవారు అయ్య,, బాబీ, అదృష్ట గారు మరియు జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపిస్తే సహించం

-ఇకపై ఆకస్మికతనిఖీలు ఉంటాయి
-ప్యాపిలి మండల బిజెపి అధ్యక్షులు:
-కెబి. దామోదర్ నాయుడు



**ప్యాపిలి ఫిబ్రవరి 7 (డ్రీమ్ టైమ్స్)**
రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని శనివారం చంద్రపల్లె ప్రాథమిక పాఠశాల,హుసేనాపురం హైస్కూల్ లలో ప్యాపిలి మండల బిజెపి అధ్యక్షులు కెబి. దామోదర్ నాయుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేయడం జరిగిందని మధ్యాహ్న భోజనం నిర్వాహకులు బాధ్యతతో నాణ్యమైన భోజనాన్ని అందించడాన్ని అభినందిస్తున్నానన్నారు. ఇకపై మండలం లో వారంలో రెండు రోజులు ఏదో ఒక పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు చేస్తామని నాణ్యత లోపిస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకునేలా చేస్తామన్నారు.

# విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి:

సిఐ : వెంకట్రాంరెడ్డి ,ఎస్సై: నాగార్జున



**ప్యాపిలి ఫిబ్రవరి 7 (డ్రీమ్ టైమ్స్)**
పట్టణంలోని కస్తూరిబాయ్ పాఠశాలను శనివారం ప్యాపిలి సిఐ వెంకట్రాంరెడ్డి, ఎస్సై నాగార్జున సందర్శించారు. అనంతరం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సందర్శించి, విద్యార్థులకు బాల్య వివాహాలు, పోక్సో కేసులు, సైబర్ మోసాలు, మైనర్ల డ్రైవింగ్, హెల్మెట్ ధరించడం, రోడ్డు ప్రమాదాల ప్రతిరక్షణపై అవగాహన కల్పించారు. అనుమానాస్పద కార్యకలాపాలను అధికారులకు తెలియజేయాలని కోరారు. సోషల్ మీడియాను ఉపయోగిస్తున్నప్పుడు, ఆన్‌లైన్‌లో వ్యక్తిగత సమాచారాన్ని పంచుకునేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని , సీఐ వెంకట్రాంరెడ్డి ఎస్సై నాగార్జున విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమం లో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# అగ్నిప్రమాద బాధితులకు అండగా ఉంటాం

- ఎన్ఎండి ఫిరోజ్
= ఘటనా స్థలాన్ని పరిశీలించిన టీడీపీ నేత
= రూ.10వేల ఆర్థిక సాయం అందజేత
= బాధితులకు భరోసా ఇచ్చిన టీడీపీ నాయకులు



**నంద్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 07 (డ్రీమ్ టైమ్స్)**
నంద్యాల పట్టణం 38వ వార్డు పరిధిలోని ఎస్పీవై రెడ్డి స్మార్ట్ సిటీ కాలనీలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం కావడం అత్యంత దురదృష్టకరమని తెలుగు దేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పేర్కొన్నారు. 38వ వార్డు ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడుతో కలిసి శనివారం ప్రమాద స్థలాన్ని పరిశీలించి బాధితులను ప్రత్యక్షంగా కలిసి పరామర్శించారు. ప్రమాదానికి కారణాలను బాధితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన బాధితుల పరిస్థితిని చూసి చలించిన ఫిరోజ్ వార్డు ఇంచార్జి బుగ్గరాముడు ఆధ్వర్యంలో నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రూ.10వేల నగదును తక్షణ ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదంపై అధికారులతో మాట్లాడి ప్రభుత్వం నుండి బాధితులకు పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని ఫిరోజ్ హామీ ఇచ్చారు. బాధితులు అధైర్య పడకూడదని, బాధితులకు తెలుగుదేశం పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో తాటికొండ మహేష్, లింగమయ్య, ప్రవీణ్, చౌడన్న, శేఖర్ , కేశాలు, అబ్దుల్లా, చిన్న రాయుడు, జాన్సన్, సౌభాగ్య, శేసన్న, స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అటల్ ల్యాబ్‌ల వినియోగంతో అద్భుత ఫలితాలు

-జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి

**రైల్వే కోడూరు ఫిబ్రవరి 7 (డ్రీమ్ టైమ్స్)**
డ్రీమ్ టైమ్స్ ఫిబ్రవరి 7 అటల్ ల్యాబ్ లను సక్రమంగా వినియోగించినట్లయితే అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చునని జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి అన్నారు. శనివారం ఉదయం చిట్వేల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న అటల్ టింకరింగ్ ల్యాబ్ ను ఆయన సందర్శించారు. ల్యాబ్ లో నిర్వహిస్తున్న ప్రయోగాలను, రూపొందించిన ప్రాజెక్టులను ఆయన పరిశీలించారు. విద్యార్థులు సాధించిన నైపుణ్యాలను పరీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిట్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని అటల్ టింకరింగ్ ల్యాబ్ లో చక్కటి ప్రయోగాలు నిర్వహించే నైపుణ్యాభివృద్ధిని విద్యార్థులు పెంపొందించు కొన్నారని అన్నారు. ఫలితంగా వారు రాకెటరీ చాలెంజ్ ప్రయోగాలలో సౌత్ ఇండియా స్థాయిలో ఐదవ స్థానం సాధించారన్నారు. అలాగే స్కూల్ ఎన్నోవేటివ్ మారతాన్ ప్రయోగాలలో జాతీయస్థాయి విజేతలుగా నిలిచారన్నారు. సైన్స్ ఫెయిర్ నందు రాష్ట్ర స్థాయికి మూడు ప్రాజెక్టులు



ఎంపిక కావడం కూడా జరిగిందన్నారు. వికసిత్ భారత్ బిల్డ్ తాన్ ప్రయోగాలలో రాష్ట్రస్థాయికి ఈ పాఠశాల నుండి విద్యార్థులు వెళ్లారన్నారు. విద్యార్థులలో వినూత్నమైన ఆలోచనలు పెంపొందించేటట్లు కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు దుర్గరాజు, ల్యాబ్ ఇన్చార్జ్ శివ నారాయణ గౌడ్, మరియు ఉపాధ్యాయ సిబ్బందిని ఆయన అభినందించారు. అన్నమయ్య జిల్లాలోని అన్ని అటల్ టింకరింగ్ ల్యాబ్ లు సమర్థవంతంగా పనిచేసి విద్యార్థులలో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించాలని ఆయన సూచించారు.అలాగే అప్ కాస్ట్ జిల్లా కోఆర్డినేటర్ రవి శంకర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో ఏర్పాటుచేసిన కిచెన్ గార్డెన్ ను సందర్శించి, ఆకుకూరలు, కాయగూరలు పెంపకం చాలా చక్కగా నిర్వహించడం పట్ల ఉపాధ్యాయుల యొక్క కృషిని అభినందించారు.అలాగే అకాడమిక్ పెర్ఫార్మన్స్ ని మానిటరింగ్ చేయడానికి రాయచోటి డైట్ కళాశాల నుంచి వచ్చిన సీనియర్ లెక్చరర్ కరణం యుగంధర్ పదవ తరగతి యాక్షన్ ప్లాన్ నందు విద్యార్థుల ప్రగతిని పరీక్షించడం జరిగింది.అలాగే పదవ తరగతికి బోధించే ఉపాధ్యాయులకు విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించేలా విలువైన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. రాబోవు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో విద్యార్థులందరూ బాగా రాసి అందరూ అత్యుత్తమ మార్కులతో విజయం సాధించేలా పట్టుదలతో చదవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గరాజు, అప్ కాస్ట్ జిల్లా కోఆర్డినేటర్ రవిశంకర్ రెడ్డి, అటల్ ఇంచార్జి ఉపాధ్యాయులు శివ నారాయణ గౌడ్, భాస్కర్ రెడ్డి, సుభాష్ చంద్రబోస్, పి రాజశేఖర్, సోఫియా, కళావతి, సుహాసిని, సునీత కుమారి , తిరుమల విశ్వనాథం,రఫీ, చిన్నబాబు, నాగమణి మొదలగు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించండి, ప్రాణాలు కాపాడుకోండి,

తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు.

**రైల్వే కోడూరు ఫిబ్రవరి 7 డ్రీమ్స్ టైమ్స్:**
రైల్వే కోడూరు పట్టణంలోని టోల్గేట్ సెంటర్ గాంధీ విగ్రహం దగ్గర శనివారం రేణిగుంట డిఎస్పి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు వారి సౌజన్యంతో పాత్రికేయులకు కానిస్టేబుల్ కు హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనం కలిగిన ప్రతి ఒక్కరూ బాధ్యతగా ప్రమాదాల నుండి హెల్మెట్ ద్వారా రక్షణ పొందాలని ఆయన తెలిపారు. ముఖ్యంగా రైల్వే కోడూరు రేణిగుంట నుండి వెళుతున్న సందర్భాల్లో ఎన్నో ప్రమాదాలతో చనిపోయిన సందర్భాలు ఉన్నాయని అంగ వికలత్వం కలిగిన వారు కూడా ఉన్నారని బాధిత కుటుంబాలు ఎంతో శోకసముద్రమైన సమస్యలు ఉన్నాయని కావున ప్రతి ఒక్కరూ వాహనం నడిపేవారు బాధ్యతగా హెల్మెట్ ధరించి ప్రయాణం చేయడం స్వల్ప గాయాలతో బయట పడి మీ కుటుంబాలు




క్షేమంగా ఉంటాయన్నారు. ప్రస్తుతం అమర్ హాస్పిటల్ ఉచితంగా అందజేసిన హెల్మెట్లను ధరించి ప్రాణ రక్షణపొందాలని ఆయన కోరారు. తర్వాత డిఎస్పి శ్రీనివాసరావు మాట్లాడుతూ శివరాత్రి పర్వదినానికి వై కోట గుండాలకోన, కుంటకోన, వెంకటరాజు పల్లి దగ్గర ఉన్న గుండాలకోనకు భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నందున అక్కడ ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఏర్పాటు బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. రైల్వే కోడూరు లో నకిలీ ప్రెస్ స్టిక్కర్లు అంటించుకుని తిరుగుతున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇటువంటి అక్రమ కార్యక్రమాలను నియంత్రించేందుకు ప్రత్యేకంగా చర్యలు చేపడుతున్నామని త్వరలోనే అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టుకు మాత్రమే క్యూఆర్ కోడ్ తో కూడిన ప్రెస్ స్టిక్కర్లు అందజేస్తామని వాటి ద్వారా నకిలీ ప్రెస్ వాహనాలకు అడ్డుకట్ట వేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అమర్ హాస్పిటల్ మేనేజర్ ఆనంద్ కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు ముక్కాసాయి వికాస్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ ఎర్రగుంట్ల జయప్రకాష్, క్లస్టర్ ఇంచార్జి పటాన్ మౌలా, తెలుగుదేశం పార్టీ టౌన్ అధ్యక్షుడు పోకల మణి, డి.జయప్రకాష్ నారాయణ వర్మ,నాగినేని బాలసుబ్రమణ్యం,పోతురాజు నవీన్, నార్జాల హేమరాజు, తాతంశెట్టి నాగేంద్ర, నాగోలు అమర్నాథ్, హేమంత్ కుమార్, తోట శ్రీనివాసులు, దరిస వెంకటరెడ్డి ముత్యాల కిషోర్, విక్టరీ నరసింహారెడ్డిసర్కిల్ ఇన్స్పెక్టర్లు పి చంద్రశేఖర్, శ్రీనివాసరావు, రైల్వే కోడూరు ఎస్సై లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, ఓబులవారిపల్లి ఎస్ఐ మహేష్ నాయుడు, చిట్వేల్ ఎస్సై వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ యంత్రాల అద్దె యాప్‌పై అవగాహన

**రైల్వే కోడూర్ ప్రతినిధి, ఫిబ్రవరి 8 డ్రీమ్ టైమ్స్:**
చిట్వేల్ మండల వ్యవసాయ కార్యాలయంలో శనివారం మండల స్థాయిలో వ్యవసాయ యంత్రాలను అద్దెకు పొందేందుకు రూపొందించిన ‘ఉబెరైజేషన్ ఆఫ్ ఫామ్ మెషినరీ’ మొబైల్ అప్లికేషన్‌పై రైతులకు, యంత్రాల సరఫరాదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైల్వే కోడూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్. మణి వారు రైతులతో మాట్లాడుతూ. ఈ అప్లికేషన్ ద్వారా రైతులు తమకు అవసరమైన వ్యవసాయ యంత్రాలను క్యాబ్ సేవల తరహాలో అద్దెకు తీసుకునే అవకాశం కల్పించబడిందన్నారు. దీంతో



రైతులకు తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో వ్యవసాయ యంత్ర సేవలు లభిస్తాయని తెలిపారు. ఈ విధానంతో సమయం ఆదా కావడంతో పాటు కూలీల ఖర్చు కూడా తగ్గుతుందని పేర్కొన్నారు. రైతులు ప్లే స్టోర్‌లో అందుబాటులో ఉన్న ‘ఏపీఏఐఎంఎస్ 2.0’ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని, తమ మొబైల్ నంబర్‌తో ఓటీపీ ద్వారా లాగిన్ అయి అందుబాటులో ఉన్న వ్యవసాయ యంత్రాలను అద్దెకు పొందవచ్చని వివరించారు. రైతు సేవా కేంద్రాల్లో పనిచేస్తున్న వీఏఏ, వీఏహెచ్‌ఏలు రైతులందరికీ ఈ అప్లికేషన్‌పై పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని సూచించారు. ప్రస్తుతం ఈ యాప్ ద్వారా డ్రోన్లు, ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, బేలర్లు అద్దెకు అందుబాటులో ఉన్నాయని, రానున్న రోజుల్లో మరిన్ని వ్యవసాయ యంత్రాలను కూడా అప్లికేషన్‌లో చేర్చనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి. సుధాకర్, యంత్ర పరికరాల యజమానులు, సీహెచ్‌సీ సభ్యులు, రైతులు, ఆర్ఎస్‌కే సిబ్బంది పాల్గొన్నారు.


# చిన్నారుల సంక్షేమమే లక్ష్యంగా దుస్తుల పంపిణీ

**హుస్నాబాద్, ఫిబ్రవరి 7 (డ్రీమ్ టైమ్స్)**
చిగురుమామిడి మండలంలోని ముల్కనూర్ గ్రామంలో రెండు అంగన్వాడీ సెంటర్లలో చిన్నారులకు దుస్తుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది.గ్రామ సర్పంచ్ సాంబారి భారతమ్మ కొమురయ్య ఈ కార్యక్రమంలో పాల్గొని దుస్తులను అందజేశారు. చిన్నారుల సంక్షేమమే లక్ష్యంగా గ్రామపంచాయతీ నిరంతరం పనిచేస్తోందని, అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందించడమే తమ



ప్రధాన ఉద్దేశమని సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పైడిపెల్లి వెంకటేష్, వార్డు సభ్యులు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# భక్తుల కోలాహలం నడుమ రథోత్సవం



**పత్తికొండ ఫిబ్రవరి 7 (డ్రీమ్ టైమ్స్)**
పత్తికొండ పట్టణంలో వెలసిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి రథోత్సవం ను ఎమ్మెల్యే కేఈ.శ్యాంకుమార్ ప్రారంభించారు.శనివారం పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలోఎమ్మెల్యే కు ఆలయ కమిటీ నిర్వాహకులు స్వాగతం పలికి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యేకి పూలమాల శాలువాతో సత్కరించారు.రథోత్సవానికి ప్రత్యేక పూజలు చేసి ఎమ్మెల్యే,సర్పంచ్ కొమ్ము దీపిక,కొబ్బరికాయ కొట్టి రథోత్సవం ప్రారంభించారు.ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ వేడుకలను తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తేరుబజార్‌కు చేరుకున్నారు. అశేష జనవాహిని మధ్య పోతులూరి స్వామి వారి వేడుక వైభవంగా సాగింది.ఈ కార్యక్రమంలో సాంబశివారెడ్డి,సురేష్ కుమార్,ప్రమోద్ కుమార్ రెడ్డి,తాసిల్దార్ ప్రజా ప్రతినిధులు,వివిధ కమిటీల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.


# మహా సంకల్ప తిరుమల పాదయాత్రకు కూటమి నేతల సంఘీభావం

**రైల్వే కోడూరు ప్రతినిధి ఫిబ్రవరి 7 (డ్రీమ్ టైమ్స్)**
చంద్రబాబు నాయుడు ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో జైలుకు వెళ్లిన సందర్భంగా, తనపై కేసులు లేకుంటే తిరుమలకు పాదయాత్ర చేపడతానని బండ్ల గణేష్ చేసిన మొక్కు ఇప్పటికీ నెరవేరుతుందని తెలిపారు. ఆ మొక్కులో భాగంగా ప్రారంభమైన మహా సంకల్ప (తిరుమల) పాదయాత్రకు కూటమి ప్రభుత్వం మద్దతుగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఈ పాదయాత్రలో భాగంగా



శనివారం రైల్వే కోడూరు నియోజకవర్గం రెడ్డిపల్లి సమీపంలో భారీ జనసందోహంతో సంఘీభావ కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ పారిశ్రామిక వేత్త మాచినేని విశ్వేశ్వర్ నాయుడు, మాజీ తానా అధ్యక్షులు వేమన సతీష్ ఆధ్వర్యంలో పాదయాత్రకు మద్దతు ప్రకటించారు.
ఈ సందర్భంగా చిట్వేలు మండల టీడీపీ అధ్యక్షుడు కాకర్ల నాగార్జున మాట్లాడుతూ, ప్రజాస్వామ్య పరిరక్షణకు, ధర్మపాలనకు ఈ మహా సంకల్ప పాదయాత్ర ప్రతీకగా నిలుస్తోందని అన్నారు. ప్రజల నుంచి లభిస్తున్న విశేష స్పందన కూటమి ప్రభుత్వంపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని తెలిపారు.
ఈ కార్యక్రమంలో కట్టా గుండయ్య నాయుడు, చప్పిడి బాబు, నరేష్, పెనగలూరు మండలం టీడీపీ అధ్యక్షుడు నారాయణ రెడ్డి, బుంగటావుల రాజశేఖర్, కట్టా గిరిబాబు, కాటూరి నరసింహులు, తేనేపల్లి చిన్న, బాలు రెడ్డయ్య, దుగ్గిన వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమిటీ హాలకు స్థలం కేటాయించాలి...



**పత్తికొండ ఫిబ్రవరి 7 (డ్రీమ్ టైమ్స్)**
పత్తికొండ రెవెన్యూ డివిజన్ కేంద్రమైన పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాలకు స్థలం కేటాయించాలని శనివారం దళిత నాయకుల ఆధ్వర్యంలో స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో రాష్ట్ర ఎస్సీ కమిషన్ కేఎస్ జవహార్ కు వినతపత్రం అందజేశారు.అనంతరం దళిత నాయకులు టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముత్యాల తిరుపాలు, న్యాయవాది సుధాకర్ లు మాట్లాడుతూ పత్తికొండ రెవెన్యూ డివిజన్లో ఇప్పటివరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు రెవెన్యూ డివిజన్ పరిధిలో 11 మండలాలు ఉన్నాయి దళిత బిడ్డలు డివిజన్ అధికారుల దగ్గరకు నిత్యం ఏదైనా పనుల కోసం వస్తే వారికి సేద తీసుకోవడానికి కమిటీ హాల్ లేకపోవడం పురుషులు మహిళలు ఇబ్బంది పడేటువంటి పరిస్థితి ఏర్పడిందని గతంలో ఎన్నో మార్లు అధికారులకు మొరపెట్టుకున్న స్థలాన్ని కేటాయించలేదని వాపోయారు ఇప్పటికైనా సర్వేనెంబర్ 61-2 మరియు 101 అలాగే ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ పక్కనే ఉన్నటువంటి స్థలాన్ని కేటాయించే విదంగా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్ కుమార్ సునీల్ అనిల్ దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి తిరుణాలో పాల్గొన్నా మాజీ ఎమ్మెల్యే



**పత్తికొండ ఫిబ్రవరి 7 (డ్రీమ్ టైమ్స్)**
శ్రీశ్రీశ్రీ మద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి తిరుణాల సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ పాల్గొన్ని స్వామి-అమ్మవార్లకు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం రథం వద్ద కొబ్బరికాయ కొట్టి సంప్రదాయబద్ధంగా పూజలు చేసి,ప్రజలందరికీ స్వామివారి ఆశీస్సులు కలగాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా భక్తులు,ఆలయ కమిటీ సభ్యులు వేడుకలలో పాల్గొన్నారు..ఈ కార్యక్రమంలో పత్తికొండ మాజీ ఎంపీపీ ఎంపీపీ నారాయణదాసు సర్పంచ్ దీపిక,వైస్ సర్పంచ్,,మండలాల కన్వీనర్లు, జడ్పిటిసిలు,ఎంపీపీలు,రాష్ట్ర కమిటీ నాయకులు,మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నాటు సారా,గంజాయి నియంత్రణపై ఎక్సైజ్ అధికారుల సమీక్ష

**కర్నూలు, ఫిబ్రవరి 7 (డ్రీమ్ టైమ్స్)**
కర్నూలు జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పి. శ్రీదేవి తన కార్యాలయంలో కర్నూలు మరియు నంద్యాల జిల్లాల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్లతో నెలవారీ నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటికే కర్నూలు జిల్లాను నాటు సారా రహిత జిల్లాగా ప్రకటించిన నేపథ్యంలో తిరిగి నాటు సారా తయారీ జరగకుండా పాత నేరస్తులపై కట్టుదిట్టమైన నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించారు. అలాగే పాత నేరస్తులపై బైండోవర్ చర్యలు తీసుకోవడంతో పాటు నాటు సారా తయారీని మానివేసిన వారికి ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జిల్లాలో జరుగుతున్న వివిధ




జాతరలు మరియు పండుగలను దృష్టిలో ఉంచుకుని పొరుగు రాష్ట్రాల నుంచి అక్రమంగా మద్యం జిల్లాలోకి ప్రవేశించకుండా నిరంతర నిఘా కొనసాగిస్తూ దాడులు చేపట్టాలని ఆదేశించారు. పొరుగు రాష్ట్రాల మద్యం కేసులు మరియు గ్రేవ్ క్రైమ్ కేసుల్లో దర్యాప్తును వేగవంతం చేసి చార్జ్ షీట్లు కోర్టుకు సమర్పించాలని సూచించారు. అదేవిధంగా గంజాయి సాగు మరియు ఇతర నార్కోటిక్ డ్రగ్స్ సరఫరాను అరికట్టేందుకు గట్టి నిఘా ఏర్పాటు చేసి సమాచారం సేకరించి దాడులు నిర్వహించాలని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న గంజాయి కేసుల్లో మ్యాజిస్ట్రేట్ సమక్షంలో ఇన్వెంటరీ పూర్తి చేసి దర్యాప్తును ముగించి చార్జ్ షీట్లు దాఖలు చేయాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ రావిపాటి హనుమంతరావు , కర్నూలు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి మచ్చ సుధీర్ బాబు , నంద్యాల జిల్లా ఎక్సైజ్ అధికారి ఎస్. రవికుమార్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్లు డి. రామకృష్ణారెడ్డి , శ్రీ వి. రాముడు మరియు కర్నూలు, నంద్యాల జిల్లాల ఎక్సైజ్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

# దుకాణదారుల సమన్వయంతో రోడ్డు ఆక్రమణల నియంత్రణ

**- జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు**

**రైల్వే కోడూరు ప్రతినిధి, ఫిబ్రవరి 7 (ట్రైన్ టైమ్స్):**
దుకాణదారులతో సమన్వయం చేసుకొని రోడ్లపై ఆక్రమణలు నియంత్రించాలని తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు ఆదేశించారు. రైల్వే కోడూరు నియోజకవర్గం తిరుపతి జిల్లాలో విలీనమైన తర్వాత తొలిసారిగా శనివారం చిట్వేలు పోలీస్ స్టేషన్‌ను ఆయన పరిశీలించారు. పట్టణంలో దుకాణాలు రోడ్డు వరకు విస్తరించడంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని విలేకరులు అడిగిన ప్రశ్నకు స్పందించిన ఎస్పీ, రోడ్డు ఆక్రమించి ఏర్పాటు చేసిన పందిళ్లను దుకాణదారులతో చర్చించి తొలగించే చర్యలు చేపట్టాలని



సూచించారు.
పోలీస్ స్టేషన్ భవనం నిర్మించి చాలా కాలం అయినప్పటికీ కూల్చాల్సిన అవసరం లేదని, పైభాగంలో ఇనుప రేకులు ఏర్పాటు చేసి వర్షపు నీరు లోపలికి రాకుండా చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. ఇసుక రవాణా సమయంలో ట్రాక్టర్లు, లారీలపై తప్పనిసరిగా టార్పాలిన్ కప్పి రవాణా చేయాలని ఆదేశించారు. కోళ్ల మలినాలను తరలించే వాహనాల్లో డబ్బాలపై మూత తప్పనిసరిగా పెట్టుకొని వెళ్లాలని స్పష్టం చేశారు. చిట్వేలు మండలం అనుంపల్లి వద్ద ఉన్న జిల్లా సరిహద్దు చెక్‌పోస్టులో మండల స్థాయి అధికారులు సమన్వయంతో తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసరావు, రైల్వే కోడూరు గ్రామీణ సీఐ శ్రీనివాసులు, చిట్వేలు ఎస్ఐ వినోద్‌కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు.



**రుద్రవరం.( డ్రీమ్ టైమ్స్ న్యూస్)**
మండల కేంద్రం రుద్రవరం సమీపంలో వెలసిన శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఘనంగా పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వారణాసి గోపి శర్మ ఆధ్వర్యంలో కుంకుమార్చన, రూప దీప నైవేద్యాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కర్నూలు, నంద్యాల, ప్రకాశం ,కడప జిల్లాల నుంచి వచ్చినభక్తులు స్వామిని దర్శించుకున్నారు. పూజా కార్యక్రమానికి హాజరైన భక్తులకు ఆలయ నిర్వహకులు ఉదయం అల్పాహారము మధ్యాహ్న భోజన వసతి కల్పించారు.

# ఆమనగల్లు అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

**- ఎంపీ మల్లు రవి**
**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**ఆమనగల్లు,ఫిబ్రవరి 7 (డ్రీమ్ టైమ్స్)**
రాష్ట్రంలోనే ఆమనగల్లు మున్సిపాలిటీ ఆదర్శవంతంగా తీర్చి దిద్దడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని ఎంపీ మల్లురవి స్పష్టం చేశారు. శనివారం ఆయన పుర ఎన్నికల నేపథ్యంలో 12వ



వార్డు అభ్యర్థి అప్పం శ్రీనుకు మద్దతుగా కర్నార్ మీటింగ్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే ఒక స్పష్టమైన రోడ్ మ్యాప్ ను ప్రజలకు ముందుంచారు. త్వరలోనే ఆమనగల్లు లో అన్ని ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేస్తానన్నారు. కావున 12వ వార్డు ఓటర్ లు కాంగ్రెస్ అభ్యర్థి అప్పం శ్రీనును భారీ మెజార్టీతో గెలిపించి అభివృద్ధి పాటుపడాలని కోరారు.

# నేడు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**నంద్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 7 (డ్రీమ్ టైమ్స్)**
నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ థియేటర్)లో ఈనెల 8వ తేదీ ఆదివారం ఉదయం 10.30 గంటలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయనున్నట్లు టీడీపీ నాయకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు బాధిత కుటుంబ సభ్యులకు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి స్థానిక పార్టీ నేతలు, కార్యకర్తలతో పాటు మీడియా ప్రతినిధులు పాల్గొనాలని వారు కోరారు.

# బిజినెస్

## మళ్లీ తగ్గిన బంగారం, వెండి ధరలు..
# తులం ధర ఎంత ఉందో తెలుసా?

శనివారం ఉదయం 8గంటల లోపు దేశంలోని వివిధ నగరాలు, పట్టణాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఇక్కడ చూద్దాం..

చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,55,450 లు ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,42,490 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,79,900

ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,53,700, 22 క్యారెట్ల ధర రూ.1,40,890 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,74,900గా ఉంది.

ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,53,850 క్యారెట్ల ధర రూ.1,41,040 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,74,900గా ఉంది.

కోల్‌కతాలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,57,160, 22 క్యారెట్ల ధర రూ.1,44,060 గా ఉంది.వెండి కిలో ధర రూ.2,74,900గా ఉంది.

బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,53,700, 22 క్యారెట్ల ధర రూ.1,40,890 గా ఉంది. వెండి కిలో ధర రూ.వెండి కిలో ధర రూ.2,74,900గా ఉంది.




హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,53,700, 22 క్యారెట్ల ధర రూ.1,40,890 గా ఉంది. వెండి కిలో ధర రూ.వెండి కిలో ధర రూ.2,79,900గా ఉంది.

విజయవాడలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,53,700, 22 క్యారెట్ల ధర రూ.1,40,890 గా ఉంది. వెండి కిలో ధర రూ.వెండి కిలో ధర రూ.2,79,900గా ఉంది.

విశాఖపట్నంలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,53,700, 22 క్యారెట్ల ధర రూ.1,40,890 గా ఉంది. వెండి కిలో ధర రూ.వెండి కిలో ధర రూ.2,79,900గా ఉంది.

# ఇక హార్లే డేవిడ్‌సన్ బైకులు చౌక!



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7**

అమెరికాకు చెందిన వాహన సంస్థల ధరలు భారీగా తగ్గబోతున్నాయి. భారత్–అమెరికా దేశాల మధ్య ఎట్టకేలకు మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదరడమే ఇందుకు కారణం. ఇందులో భాగంగా అమెరికాకు చెందిన మోటర్ సైకిళ్ల తయారీ సంస్థ హార్లే డేవిడ్‌సన్‌కు చెందిన బైకులు మరింత చౌకగానున్నాయి. 800–1,600 సీసీ ఇంజిన్ సామర్థ్యం కలిగిన మోటర్ సైకిళ్లపై ఎలాంటి సుంకాలు ఉండబోవని అధికార వర్గాలు ప్రకటించడంతో ఈ వాహన ధరలు తగ్గనున్నాయని హార్లే డేవిడ్‌సన్ ప్రకటించింది. 1,600 సీసీ ఇంజిన్ సామర్థ్యం కలిగిన వాహన దిగుమతులపై 50 శాతంగా ఉన్న దిగుమతి సుంకాన్ని గతేడాది 40 శాతానికి తగ్గించారు. 1,600 సీసీ కంటే ఎక్కువ ఇంజిన్ సామర్థ్యం కలిగిన వాహనాలపై 50 శాతం సుంకాన్ని 30 శాతానికి దించా రు. దేశీయ మార్కె ట్లో తన వాహనాలను విక్రయించడానికి 2020లో హీరో మోటోకార్ప్‌తో హార్లీ డేవిడ్‌సన్ ఒప్పందం కుదుర్చుకున్నది.

# టాటా ఈవీలపై రూ 3 లక్షల డిస్కౌంట్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7

ప్రముఖ ఆటోమొబైల్ దిగ్గజం టాటా మోటర్స్ కొనుగోలుదారులకు శుభవార్తను అందించింది. దేశవ్యాప్తంగా ఈవీల పరిధిని మరింత విస్తరించడానికి ఆయా మాడళ్లపై రూ.3 లక్షల వరకు డిస్కౌంట్‌ను ఇస్తున్నట్టు తాజాగా ప్రకటించింది. కంపెనీకి చెందిన టియాగో ఈవీపై రూ.85 వేల వరకు రాయితీ ఇచ్చిన సంస్థ..పంచ్ ఈవీపై రూ.1.25 లక్షలు, నెక్సాన్ ఈవీ 3.0పై రూ.65 వేలు, కర్వ్ ఈవీపై రూ.3.10 లక్షలు, హారియర్ ఈవీపై రూ.2.75 లక్షల చొప్పున రాయితీ ఇచ్చారు. వీటితోపాటు నెక్సాన్, పంచ్, అల్ట్రోజ్, హారియర్ మాడళ్లపై రూ.85 వేల వరకు తగ్గింపు ధరతో విక్రయిస్తున్నది.




# ఆరంభం అదుర్స్

# స్పోర్ట్స్

### సూర్యకుమార్ అజేయ అర్ధ సెంచరీ
### మూడు వికెట్లతో సిరాజ్ విజృంభణ
### అమెరికాపై భారత్ విజయం



**ముంబై:**

దశాబ్దం తర్వాత సొంత ఇలాఖాలో జరుగుతున్న టీ20 ప్రపంచకప్‌లో భారత్ తమ జైత్రయాత్ర మొదలుపెట్టింది. ముచ్చటగా మూడోసారి టైటిల్ గెలువాలన్న పట్టుదలతో ఉన్న టీమ్‌ఇండియా..తమ తొలి మ్యాచ్‌లో ఆకట్టుకుంది. శనివారం జరిగిన గ్రూపు–ఏ పోరులో భారత్ 29 పరుగుల తేడాతో అమెరికాపై విజయం సాధించింది. తద్వారా పొట్టి ఫార్మాట్‌లో అప్రతిహత విజయాల జోరు కొనసాగిస్తున్నది. తొలుత కెప్టెన్ సూర్యకుమార్‌యాదవ్(49 బంతుల్లో 84 నాటౌట్, 10ఫోర్లు, 4సిక్స్‌లు) అజేయ అర్ధసెంచరీతో భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 161/9 స్కోరు చేసింది. తిలక్‌వర్మ(25), ఇషాన్‌కిషన్(20) ఫర్వాలేదనిపించగా, అభిషేక్‌శర్మ(0), శివమ్‌దూబే(0), రింకూసింగ్(6), హార్దిక్‌పాండ్యా(5) ఘోరంగా విఫలమయ్యారు.

షాడ్లె వాన్ షల్విక్(4/25) ధాటికి 77 పరుగులకే 6 వికెట్లు చేజార్చుకున్న జట్టును సూర్యకుమార్ ఒంటిచేత్తో సాధికారిక స్కోరు అందించాడు. టెయిలెండర్లతో కలిసి జట్టుకు విలువైన పరుగులు సాధించిపెట్టాడు. ఆ తర్వాత లక్ష్యఛేదనకు దిగిన అమెరికా 20 ఓవర్లలో 132/8 స్కోరుకు పరిమితమైంది. గాయంతో దూరమైన హర్షిత్‌రానా స్థానంలో జట్టులోకి వచ్చిన సిరాజ్(3/29) ధాటికి యూఎస్‌ఏ బ్యాటర్లు నిలదొక్కుకోలేకపోయారు. తన దేశవాళీ ఫామ్‌ను కొనసాగిస్తూ సిరాజ్ వికెట్ల వేట కొనసాగించాడు. శుభమ్(37), సంజయ్(37), మిలింద్(34) ఆకట్టుకోగా, మిగతావారు సింగిల్ డిజిట్ స్కోర్లకు పరిమితమయ్యారు. సాధికారిక ఇన్నింగ్స్‌తో జట్టు విజయంలో కీలకమైన సూర్యకుమార్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది. ఈనెల 12న ఢిల్లీలో నమీబియాతో భారత్ తలపడనుంది.

**సూర్య 'కెప్టెన్' ఇన్నింగ్స్:**

టాస్ గెలిచిన అమెరికా కెప్టెన్ మోనాంక్‌పటేల్ మరో ఆలోచన లేకుండా బౌలింగ్ ఎంచుకున్నాడు. కెప్టెన్ నిర్ణయాన్ని బలపరుస్తూ అమెరికా బౌలర్లు టీమ్‌ఇండియాను ఆదిలోనే కట్టడి చేయడంలో సఫలమయ్యారు. సూపర్‌ఫామ్‌మీదున్న హార్డ్‌హిట్టర్ అభిషేక్‌శర్మ తాను ఎదుర్కొన్న తొలి బంతికే భారీ షాట్ ఆడబోయి అలీఖాన్ బౌలింగ్‌లో సంజయ్ క్యాచ్‌తో డకౌట్‌గా వెనుదిరిగాడు. ఈ దశలో తిలక్‌వర్మ, ఇషాన్‌కిషన్ జట్టును గాడిలోపడేసే ప్రయత్నం చేశారు. వీరిద్దరు దూకుడు తగ్గకుండా వీలుచిక్కినప్పుడల్లా బౌండరీలు బాదుతూ స్కోరుబోర్డును గాడిలోపడేశారు. అయితే షెల్విక్ ఒకే ఓవర్‌లో ఇషాన్‌కిషన్, తిలక్‌తో పాటు దూబేను ఔట్ చేసి భారత్‌ను కష్టాల్లోకి నెట్టాడు. ప్రమోషన్‌లో బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందుకొచ్చిన రింకూసింగ్ వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేపోయాడు. మెహిసిన్ బౌలింగ్‌లో షాట్ ఆడబోయిన రింకూ ఐదో వికెట్‌గా ఔటయ్యాడు. ఆల్‌రౌండర్ హార్దిక్ ఇలా వచ్చి అలా వెళ్లిపోయాడు. దీంతో 70 పరుగులకే బ్యాటర్లంతా పెవిలియన్ చేరారు. ఈ స్థితిలో అక్షర్‌పటేల్(14) జతగా సూర్యకుమార్ కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా ఆత్మవిశ్వాసం కోల్పోకుండా తనదైన శైలిలో షాట్లు ఆడుతూ కీలక పరుగులు జతచేశాడు. ఈ క్రమంలో అర్ధసెంచరీ పూర్తి చేసుకున్న సూర్య..నెత్రవాల్కర్ ఆఖరి ఓవర్‌లో విశ్వరూపం చూపెట్టాడు. ఆఫ్‌సైడ్ బంతులను వికెట్ల మీదుగా ఆడుతూ 4,6, 6,4తో దుమ్మురేపడంతో టీమ్‌ఇండియా స్కోరు 160 మార్క్ అందుకుంది.

**సిరాజ్ సూపర్:**

జట్టులో అనూహ్యంగా చోటు దక్కించుకున్న సిరాజ్ తన విలువను చాటుకున్నాడు. చివరి నిమిషంలో బుమ్రా కూడా దూరం కావడంతో సిరాజ్‌కు తుది జట్టులో చోటు దక్కింది. ఇదే అవకాశంగా మలుచుకుంటూ మూడు వికెట్లతో సిరాజ్ జట్టు విజయంలో కీలకమయ్యాడు. ఓపెనర్ అండ్రియస్ గౌస్(6)ను బోల్తా కొట్టించిన ఈ హైదరాబాదీ..సాయితేజ(2), శుభమ్‌ను ఔట్ చేసి ఆకట్టుకున్నాడు. సిరాజ్ జతగా అర్ష్‌దీప్, అక్షర్ వికెట్లు తీయడంతో అమెరికా లక్ష్యాన్ని అందుకోలేకపోయింది. మిడిలార్డర్‌లో మిలింద్, సంజయ్, శుభమ్ రాణించినా మిగతావాళ్ల వైఫల్యం గెలుపు అవకాశాలను దెబ్బతీసింది.

టీ20 ప్రపంచకప్‌లో భారత్ సాధించిన వరుస విజయాలు. దక్షిణాఫ్రికా(8), ఆస్ట్రేలియా(8) ఆ తర్వాత స్థానాల్లో ఉన్నాయి.

వాంఖడేలో జరిగిన గత పది టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో స్వల్ప స్కోరు(161)ను కాపాడుకోవడం ఇది తొలిసారి.

**సంక్షిప్త స్కోర్లు**

భారత్: 20 ఓవర్లలో 161/9(సూర్యకుమార్ 84 నాటౌట్, తిలక్ 25, షెల్విక్ 4/25, హర్మీత్ 2/26), అమెరికా: 20 ఓవర్లలో 132/8(శుభమ్ 37, సంజయ్ 37, సిరాజ్ 3/29, అర్ష్‌దీప్ 2/18)

## నెదర్లాండ్స్‌పై పాక్ విజయం..
## స్వల్ప లక్ష్యాన్ని అతికష్టంగా ఛేధించిన పాక్




టీ20 వరల్డ్ కప్‌లో భాగంగా నెదర్లాండ్స్–పాకిస్తాన్ మధ్య శనివారం జరిగిన మ్యాచులో పాక్ విజయం సాధించింది. నెదర్లాండ్స్ నిర్దేశించిన స్వల్ప లక్ష్యాన్ని అతికష్టమ్మీద ఛేధించింది పాక్. ఈ రెండు జట్లకు ఇది టోర్నీలో తొలి మ్యాచ్. తొలుత టాస్ గెలిచిన పాకిస్తాన్ బౌలింగ్ ఎంచుకుంది. దీంతో బ్యాటింగ్‌కు దిగిన నెదర్లాండ్స్ 19.5 ఓవర్లలో 147 పరుగులకే ఆలౌటైంది. నెదర్లాండ్స్ బ్యాటర్లలో స్కాట్ ఎడ్వర్డ్స్ 37 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా, బాస్ డీ లీడే 30 పరుగులు, మేఖేల్ లెవిట్ 24 పరుగులు, కోలిన్ అకెర్మాన్ 20 పరుగులు సాధించారు.మిగతా బ్యాటర్లు తక్కువ పరుగులకే వెనుదిరిగారు. పాక్ బౌలర్లలో సల్మాన్ మీర్జా 3 వికెట్లు తీయగా, మిగతా బౌలర్లు తలో వికెట్ తీశారు. అనంతరం 148 పరుగుల స్వల్ప టార్గెట్‌తో లక్ష్య ఛేధనకు దిగిన పాక్ ఒక దశలో ఓటమి ఖాయం అనిపించే స్తితికి చేరుకుంది. కానీ, 19వ ఓవర్ పాక్‌ను విజయానికి చేర్చింది. నెదర్లాండ్స్ బౌలర్ లోగాన్ వాన్ బీక్ 24 పరుగులిచ్చాడు. లేకుంటే ఈ మ్యాచులో పాక్ ఓటమి చవిచూసేదే. ఒక రకంగా చిన్న జట్టు అయిన నెదర్లాండ్స్.. పాక్‌కు ముచ్చెమటలు పట్టించింది. పాక్ ఓపెనర్ ఫర్హాన్ 47 పరుగులు (31 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్లు)తో టాప్ స్కోరర్‌గా నిలవగా, మరో ఓపెనర్ ఆయుబ్ 24 (13 బంతులు) పరుగులు చేసి పాక్ స్కోరును ముందుకు నడిపించాడు. అయితే, వీరి తర్వాత వచ్చిన కెప్టెన్ సల్మాన్ ఆఘా 12 పరుగులు మాత్రమే చేయగా, బాబర్ ఆజం 15 పరుగులే చేశాడు. మరో స్టార్ ఆటగాడు ఉస్మాన్ ఖవాజా డకౌట్ అయ్యాడు. చివర్లో ఫాహీమ్ అష్రఫ్ 11 బంతుల్లో 29 పరుగులతో మెరుపు ఇన్నింగ్స్ ఆడటం వల్ల పాక్ అతికష్టమ్మీద గెలిచింది. 19.3 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి 148 పరుగులతో లక్ష్యాన్ని ఛేధించింది. ఇక నెదర్లాండ్స్ బౌలర్లలో ఆర్యన్ దత్ రెండు వికెట్లు తీయగా, పాల్ వాన్ మరో రెండు వికెట్లు తీశాడు. లోగాన్, క్లైన్, వాన్ డెర్ తలో వికెట్ తీశారు. ఈ మ్యాచులో పాక్ గెలిచినప్పటికీ.. పసికూన నెదర్లాండ్స్ పోరాట పటిమ ఆకట్టుకుంది.

# పవన్, మహేష్‌లతో సినిమాలు.. అయినా నో ఆఫర్స్..!




సినిమా ఇండస్ట్రీలో ఎక్కువ కాలం రాణించడం అనేది చాలా కష్టం. హీరోలైన హీరోయిన్స్ అయినా స్టార్ డమ్ ఉన్నతవరకే.. ఆతర్వాత కనిపించకుండా మాయం అవుతున్నారు. ముఖ్యంగా హీరోయిన్స్ విషయంలో ఇది ఎక్కువగా కనిపిస్తుంది. కొత్త కొత్త హీరోయిన్స్ రాణిస్తున్న నేపథ్యంలో చాలా మంది సీనియర్ హీరోయిన్స్ కనిపించకుండా పోయారు. స్టార్ హీరోల సినిమాల్లో నటించిన వారు కూడా ఇప్పుడు ఎక్కడా కనిపించడం లేదు. వారిలో ప్రణీత సుభాష్ ఒకరు. ఈ ముద్దుగుమ్మ తన అందంతో కట్టిపడేసింది. హీరోయిన్ గా కెరీర్ మొదలు పెట్టిన ప్రణీత పలు సినిమాలతో మెప్పించింది. అందం అభినయం ఉన్నప్పటికీ ఈ అమ్మడు ఎక్కువ కాలం హీరోయిన్ గా రాణించలేదు. నెమ్మదిగా ఆఫర్స్ తగ్గుతూ రావడంతో సెకండ్ హీరోయిన్ గా మారింది. పవన్ కళ్యాణ్ అత్తారింటికి దారేది సినిమలో మెరిసింది. అలాగే మహేష్ బాబు హీరోగా నటించిన బ్రహ్మోత్సవం సినిమాలోనూ నటించింది. కానీ లాభం లేకుండా పోయింది. దాంతో సినిమాలకు గ్యాప్ ఇచ్చి పెళ్లి చేసుకుంది. పెళ్లి తర్వాత సినిమాలకు పూర్తిగా దూరం అయ్యింది. సినిమాలు లేకపోయినా సోషల్ మీడియాలో మాత్రం రచ్చ చేస్తుంది ఈ ముద్దుగుమ్మ ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తూ కుర్రకారును కవ్విస్తుంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోలు నెటిజన్స్ మతిపోగొడుతున్నాయి. ఈ ఫోటోలకు నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.




# మరో అర్జున్ రెడ్డి?.. ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్న 'నిలవే' ట్రైలర్!


టాలీవుడ్ యువ నటులు సౌమిత్ రావు, శ్రేయాసి సేన్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'నిలవే' . వాలెంటైన్స్ డే సందర్భంగా ఫిబ్రవరి 13న ఈ చిత్రం థియేటర్లలో విడుదల కాబోతుండగా తాజాగా ట్రైలర్‌ను వదిలింది చిత్రయూనిట్. ఈ ట్రైలర్ విడుదలైనప్పటి నుంచి సినీ ప్రియులు దీనిని సందీప్ రెడ్డి వంగా 'అర్జున్ రెడ్డి' సినిమాతో పోలుస్తున్నారు. ట్రైలర్‌లో హీరో ఎమోషన్స్, మేకింగ్ స్టైల్ మరియు రొమాంటిక్ సీన్స్ చాలా రా గా మరియు బోల్డ్‌గా ఉండటంతో , నెటిజన్లు దర్శకుడు సౌమిత్ రావును సందీప్ వంగా స్టూడెంట్‌లా ఉన్నాడే అని ప్రశంసిస్తున్నారు. లవ్‌స్టోరీగా రాబోతున్న ఈ చిత్రంలో హర్ష చెముడు, సుప్రియా ఐసోలా, జీవన్ కుమార్ కీలక పాత్రల్లో కనిపిస్తుండగా.. సౌమిత్ రావు డ సాయి వెన్నం సంయుక్తంగా దర్శకత్వం వహించారు. ఈ చిత్రానికి కళ్యాణ్ నాయక్ సంగీతాన్ని అందించాడు.

# సిద్ధూ జొన్నలగడ్డ కొత్త చిత్రం




టాలీవుడ్ స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ కొత్త సినిమాను ప్రారంభించాడు. శనివారం ఫిబ్రవరి7 ఆయన పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు అదిరిపోయే అప్‌డేట్ అందింది. ప్రస్తుతం సరైన హిట్లు లేక సతమవుతున్న సిద్ధు తన తదుపరి చిత్రాన్ని దర్శకుడు స్వరూప్ ఆర్ఎస్‌జే (ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ ఫేమ్) తో చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ క్రేజీ కాంబినేషన్‌లో రాబోతున్న చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థలు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ప్రస్తుతం 'ప్రొడక్షన్ నెం. 40'గా పిలుస్తున్న ఈ సినిమాకు సంబంధించి త్వరలోనే మరిన్ని వివరాలను చిత్రబృందం వెల్లడించనుంది. సిద్ధు తనదైన శైలిలో మరోసారి వెండితెరపై మ్యాజిక్ చేయడానికి సిద్ధమవుతున్నారని ఈసారి బాక్సాఫీస్ వద్ద బ్లాస్ట్ ఖాయమని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తూ సిద్ధుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపింది. సితార బ్యానర్‌లో సిద్ధుకి ఇది హ్యాట్రిక్ సినిమా కావడం విశేషం

# జపాన్‌లో ప్రభాస్‌కు సూపర్ క్రేజీ అనన్ మ్యాగజైన్ కవర్‌పై ప్రభాస్ ఫోటో




టాలీవుడ్ రెబల్ స్టార్ ప్రభాస్ క్రేజ్ రోజు రోజుకీ ప్రపంచవ్యాప్తంగా మరింత విస్తరిస్తోంది. ఇప్పటికే పాన్ ఇండియా స్టార్‌గా గుర్తింపు పొందిన ఆయన, ఇప్పుడు అంతర్జాతీయ వేదికలపైనా తన ముద్రను బలంగా వేస్తున్నారు. తాజాగా జపాన్‌కు చెందిన ప్రముఖ లైఫ్ స్టైల్ మ్యాగజైన్ 'అనన్' కవర్ పేజీపై ప్రభాస్ కనిపించడం అభిమానుల్లో ఉత్సాహాన్ని రేకెత్తిస్తోంది. ఫిబ్రవరి 10న విడుదల కానున్న ఈ మ్యాగజైన్ 2483వ సంచిక బ్యాక్ కవర్‌పై ప్రభాస్ ప్రత్యేకంగా చోటు సంపాదించటం విశేషం. ఈ గౌరవం సాధించిన మొట్టమొదటి భారతీయ నటుడిగా ప్రభాస్ రికార్డు సృష్టించారు. గతంలో 'ఆర్ఆర్ఆర్' సినిమా సంచలన విజయం తర్వాత ఎన్టీఆర్, రామ్ చరణ్ కలిసి ఈ మ్యాగజైన్ కవర్‌పై కనిపించిన విషయం తెలిసిందే. అయితే, ఒక భారతీయ హీరో సోలోగా అనన్ కవర్‌పై మెరవడం మాత్రం ప్రభాస్‌తోనే మొదలైంది. దీంతో ఆయన అంతర్జాతీయ ఫ్యాన్ బేస్ ఎంత బలంగా ఉందో మరోసారి రుజువైంది. ఆయన వ్యక్తిత్వం, స్టైలిష్ లుక్, గంభీరమైన ఆరా ఈ ఫోటోషూట్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మ్యాగజైన్ డిజైన్‌లో ప్రభాస్‌కు ఇచ్చిన ప్రాధాన్యం ఆయన గ్లోబల్ ఇమేజ్‌ను ప్రతిబింబిస్తోంది. డిసెంబర్ 2025లో తన సినిమాల ప్రమోషన్ నిమిత్తం ప్రభాస్ టోక్యో పర్యటనకు వెళ్లిన సమయంలో ఈ ఫోటోషూట్ నిర్వహించినట్లు సమాచారం. అప్పటినుంచే జపాన్ మీడియాలో ఆయనపై ప్రత్యేక కథనాలు వెలువడుతుండగా, ఇప్పుడు అనన్ మ్యాగజైన్ కవర్‌తో ఆ ఆసక్తి మరింత పెరిగింది. జపాన్‌లో ప్రభాస్‌కు ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్, ముఖ్యంగా 'బాహుబలి' తర్వాత ఏర్పడిన ఆదరణ, ఈ గుర్తింపుకు ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చు. ఈ వార్త బయటకు రాగానే సోషల్ మీడియా వేదికలపై ప్రభాస్ అభిమానులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తున్నారు.

# తెలుగులో అడ్రస్ లేకుండాపోయిన అర్జున్ రెడ్డి భామ.



అర్జున్ రెడ్డి సినిమాతో ఓవర్ నైట్ లో స్టార్ డమ్ సొంతం చేసుకుంది అందాల భామ షాలిని పాండే. ఈ సినిమాలో రొమాంటిక్ సీన్స్ లో రెచ్చిపోయి నటించింది. ఈ సినిమాతర్వాత కుర్రాళ్ల డ్రీమ్ గర్ల్ గా మారిపోయింది ఈ అందాల భామ. షాలిని పాండే అర్జున్ రెడ్డి సినిమా తర్వాత బిజీ అవుతుందని అంతా అనుకున్నారు కానీ అలా జరగలేదు. దాంతో పెద్దగా కనిపించలేదు ఈ చిన్నది. ఒకటి రెండు సినిమాలు చేసినప్పటికీ పెద్దగా గుర్తింపు తెచ్చుకోలేకపోయింది దాంతో టాలీవుడ్ లో కనిపించకుండా పోయింది. శాలిని పాండే 1993, సెప్టెంబరు 23న మధ్యప్రదేశ్ లోని జబల్ పూర్ లో జన్మించింది. జబల్ పూర్ లోని జబల్పూర్ గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల నుండి ఇంజనీరింగ్ పూర్తిచేసింది. ఇంజనీరింగ్ రెండవ సంవత్సరం నుండే నాటకాలలో నటించడం ప్రారంభించింది.మహానటి సినిమాలో నటించింది ఈ ముద్దుగుమ్మ. ఎన్.టి.ఆర్. కథానాయకుడు , 118, ఇద్దరి లోకం ఒకటే, నిశ్శబ్దం సినిమాల్లో నటించింది. కానీ ఈ సినిమాల్లో మహానటి, 118 సినిమాలు మాత్రమే మంచి విజయాన్ని అందుకున్నాయి. ఆతర్వాత తమిళ్, హిందీలోనూ సినిమాలు చేసింది. అక్కడ పెద్దగా ఈ అమ్మడు క్రేజ్ తెచ్చుకోలేకపోయింది. ప్రస్తుతం అడపాదడపా సినిమాలు చేస్తూ మెప్పిస్తుంది. అలాగే సోషల్ మీడియాలో ఈ బ్యూటీ షేర్ చేసే ఫోటోలకు పిచ్చిలేస్తుంది. ఓ రేంజ్ లో అందాలతో ఆకట్టుకుంటుంది.

# జీ5 వేదికగా ఓటిటిలోకి మన శంకరవరప్రసాద్ గారు




మెగాస్టార్ చిరంజీవి అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఆ క్షణం రానే వచ్చేసింది. ఈ ఏడాది సంక్రాంతి కానుకగా విడుదలై బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టించిన 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రం ఇప్పుడు డిజిటల్ తెరపై సందడి చేసేందుకు సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ సంస్థ జీ5 ఈ చిత్ర డిజిటల్ హక్కులను సొంతం చేసుకోగా.. ఈ సినిమాను ఫిబ్రవరి 11నుంచి తెలుగుతో పాటు తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. దర్శకుడు అనిల్ రావిపూడి మార్కు కామెడీ మరియు ఫ్యామిలీ ఎమోషన్స్‌తో రూపొందిన ఈ చిత్రం, థియేటర్లలో ఏకంగా రూ.375 కోట్లకు పైగా వసూళ్లు సాధించి ఇండస్ట్రీ హిట్లలో ఒకటిగా నిలిచింది. మెగాస్టార్ చిరంజీవి సరసన నయనతార కథానాయికగా నటించగా, విక్టరీ వెంకటేష్ తన స్పెషల్ అప్పీరెన్స్‌తో ప్రేక్షకులను ఫిదా చేశారు. ముఖ్యంగా ఓటీటీలో స్ట్రీమింగ్ అయ్యే వెర్షన్‌లో థియేటర్లో కట్ చేసిన కొన్ని కామెడీ సీన్లను కూడా జత చేయబోతుండటం విశేషం.

Printer. Publisher and owned by Dr k Soumya, and printed it kalanjali offset printers, shop no.23, sowjanya complex, N.K road , Srinivas Nagar, nandyal-518501 shop no 7, Sai revenue complex, mro office complex, nandyal town -518501 nandyal district (AP) editor: Dr k Sowmya. Email: editor@dream Times.in, editor@dream Times.co.in, cell:8500066609,RNI NO:APTEL 2021/81831